వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

గురువారం, జనవరి 15, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## తక్షణమే ఇరాన్‌ను వీడండి

- భారతీయులకు రాయబార కార్యాలయం కీలక సూచనలు
- ఇరాన్‌లో తీవ్ర ఉద్రిక్తంగా మారిన పరిస్థితులు
- కీలక ఆదేశాలు జారీ చేసిన భారత రాయబార కార్యాలయం
- అందుబాటులో ఉన్న రవాణా మార్గాల ద్వారా ఇరాన్‌ను వీడాలని సూచన



# స్థానిక సంస్థల్లో బీసీలకు బలమైన ప్రతినిధ్యం

## మున్సిపాలిటీల్లో 31.4%, కార్పొరేషన్లలో 30% రిజర్వేషన్

- 121 మున్సిపాలిటీల్లో 38 చైర్మన్ పదవులు బీసీలకే
- 10 మున్సిపల్ కార్పొరేషన్లలో 3 మేయర్ సీట్లు కేటాయింపు
- బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా నిర్ణయం
- చైర్‌పర్సన్లు, మేయర్లు, వార్డుల రిజర్వేషన్లపై నోటిఫికేషన్ విడుదల




హైదరాబాద్: రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియకు ప్రభుత్వం తుది మెట్టు వేసింది. వార్డులు, డివిజన్లు, చైర్‌పర్సన్, మేయర్ పదవుల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ పురపాలక శాఖ అధికారిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మహిళల వారీగా స్థానిక సంస్థల్లో ఎన్ని స్థానాలు కేటాయించాలో స్పష్టంగా పేర్కొంది. ఈ మేరకు పురపాలక శాఖ కార్యదర్శి డాక్టర్ టీకే శ్రీదేవి జారీ చేసిన జీవో నంబర్ 14తో రిజర్వేషన్ రూపకల్పన పూర్తయింది. రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీలు, 10 మున్సిపల్ కార్పొరేషన్లకు ఈ రిజర్వేషన్లు వర్తిస్తాయి. మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్లలో ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ స్థానాలను ఖరారు చేశారు. అదే సమయంలో వెనుకబడిన తరగతులకు సంబంధించి బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రామాణికంగా తీసుకుని సీట్ల సంఖ్యను

(మిగతా 2వ పేజీలో)




మా పాఠకులకు, రిపోర్టర్లకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
**సంక్రాంతి శుభాకాంక్షలు**

సంక్రాంతి సందర్భంగా గురువారం కార్యాలయమునకు సెలవు. కావున శుక్రవారం ఎడిషన్ వెలువడదు. పునర్దర్శనం శనివారం


## కాళేశ్వరం మూడో టీఎంసీకి

# పునర్వినియోగ యోచన



### తుమ్మిడిహెట్టి సుందిళ్ల అనుసంధానంతో విస్తృత ప్రయోజనాలు

- మూడో టీఎంసీ పనులకు చేసిన ఖర్చు వృథా కాకుండా చర్యలు
- హైదరాబాద్ భవిష్యత్ అవసరాలకు వాటర్ గ్రిడ్ ఆలోచన
- మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లలో భారీ నీటి నిల్వలపై దృష్టి
- నీరుపారుదల శాఖకు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు

హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మూడో టీఎంసీ కోసం చేపట్టిన పనులను వినియోగించుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలు ప్రారంభించింది. గోదావరి నుంచి మేడిగడ్డ ద్వారా మిడ్‌మానేరు వరకు రోజుకు రెండు టీఎంసీల నీటిని తరలించేలా గత ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టగా, అనంతరం మరో టీఎంసీ తరలింపునకు కూడా పనులు ప్రారంభించింది. మూడో టీఎంసీకి భారీ అంచనాలతో పనులు చేపట్టగా, ఇందులో పెద్ద మొత్తంలో పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాణహిత--చేవెళ్ల ఎత్తిపోతల పథకంలోని పనులను తిరిగి వినియోగంలోకి తేవాలని ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు నీటిని ఎత్తిపోత చేయడానికి డీపీఆర్ రూపకల్పనకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుందిళ్లకు వచ్చే జలాలను ఎల్లంపల్లి, మధ్యమానేరు ద్వారా మల్లన్నసాగర్,

(మిగతా 2వ పేజీలో)



## మహిళలను కించపరిస్తే దేశానికే నష్టం: సీపీ సజ్జనార్

- మహిళా అధికారులపై ఉద్దేశపూర్వక దుష్ప్రచారం ఆందోళనకరం
- వ్యక్తిగత దాడులు విమర్శలు కావు.. అవి నేరమే
- మహిళల గౌరవంపై దాడులు ప్రగతిపై దాడులే
- అవమానం, వివక్ష, చరిత్రహననం ఇక సహించేదిలేదు
- ముందుండి నడిపిస్తున్న మహిళలను కించపరచడం దేశానికే నష్టం

హైదరాబాద్, జనవరి 14: తెలంగాణలో మహిళా ఐఏఎస్ అధికారిపై అసభ్యకర కథనాలు ప్రసారమైన ఘటన తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ఈ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో ఈ సిట్ దర్యాప్తు జరగనుంది. ఈ నేపథ్యంలో మహిళా అధికారిపై అసత్య కథనాలు ప్రసారం చేయడంపై సీపీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా స్పందించారు. మహిళా అధికారులపై ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దుష్ప్రచారం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రజాజీవితంలో విమర్శలు సహజమే అయినా, మహిళలపై వ్యక్తిగత దాడులు, అసభ్య వ్యాఖ్యలు, ప్రతిష్ఠ హననం చేయడం విమర్శల కిందికి రావని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగి అయినా, ప్రైవేట్ ఉద్యోగి అయినా, గృహిణి అయినా మహిళ గౌరవం అపరిమితమని సీపీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. టీవీ చర్చలు, సోషల్ మీడియా పోస్టులు, వార్తా కథనాల పేరుతో మహిళలపై జరుగుతున్న దూషణలు అసహ్యకరమని పేర్కొన్నారు. మహిళలను అవమానించడం, కించపరచడం ఇకపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. పాలన, పోలీస్ శాఖ, శాస్త్ర రంగం, మీడియా సహా అన్ని రంగాల్లో మహిళలు ముందువరుసలో నిలబడి నాయకత్వం వహిస్తున్నారని గుర్తు చేశారు. ఇల్లు, ఉద్యోగం రెండింటినీ సమతుల్యం చేస్తూ కుటుంబాన్ని

(మిగతా 2వ పేజీలో)

# ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టు పర్వం

- మహిళా ఐఏఎస్‌పై కథనాల వ్యవహారంలో దర్యాప్తు వేగం
- ఇన్‌పుట్ ఎడిటర్, రిపోర్టర్ అరెస్టు మరో జర్నలిస్టుకు నోటీసులు
- ఎన్టీవీ కార్యాలయంలో సోదాలు, కంప్యూటర్ పరికరాల స్వాధీనం



హైదరాబాద్: మహిళా ఐఏఎస్ అధికారిపై అసభ్యకర కథనాల ప్రసారం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తును మరింత ఉధృతం చేసింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో సాగుతున్న ఈ విచారణలో భాగంగా ఎన్టీవీ ఛానెల్‌కు చెందిన ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టర్ సుధీర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో రిపోర్టర్ పరిపూర్ణాచారిని విచారించిన అనంతరం నోటీసులు జారీ చేసి విడుదల చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్‌రంజన్ ఫిర్యాదు మేరకు ఈ నెల 10న సీసీఎస్‌లో కేసు నమోదైంది. కథనాల ప్రసారానికి సంబంధించి ఎన్టీవీతో పాటు పలు టీవీ ఛానెల్స్, యూట్యూబ్ వేదికలు, డిజిటల్ మీడియా సంస్థల పేర్లను

(మిగతా 2వ పేజీలో)

## తొలిరోజే కోడి పందేలలో కోట్ల రూపాయల లావాదేవీలు

- ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు హాజరు
- పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల్లో కోతి, గుండాట, కోతముక్క జూదాలు
- విజేతలకు భారీ బహుమతులు, కొన్ని పందేలు నిమిషాల్లో ముగింపు
- హైదరాబాద్, తెలంగాణ నేతల హాజరు
- రెవెన్యూ, పోలీసులు కంట్రోల్, కానీ పందేల ఉత్సాహం అడ్డుకుపడలేదని వెల్లడింపు



అమరావతి: ఉమ్మడి పశ్చిమగోదావరిలో బుధవారం కోడి పందేలు భారీస్థాయిలో

(మిగతా 2వ పేజీలో)



## ఇన్‌స్టాగ్రామ్ వలలో చిక్కిన బాధితులు దంపతుల బ్లాక్‌మెయిల్ బాగోతం

- సోషల్‌మీడియా వేదికగా రెండేళ్లుగా సాగిన అక్రమ దందా
- ఆకర్షణ పేరుతో మహిళ ఎర వీడియోలతో భర్త బెదిరింపు
- డబ్బుల కోసం ఏకాంత భేటీలు, గుట్టుగా రికార్డింగ్
- వ్యాపారులు, వైద్యులు సహా పలువురు బాధితులు

## జర్నలిస్టుల అరెస్టులు ప్రజాస్వామ్యానికి మచ్చ



- పండుగపూట ముగ్గురు జర్నలిస్టుల అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- విచారణకు పిలవాల్సిందిపోయి అర్ధరాత్రి దాడులా వ్యవహారం
- డీజీపీ జర్నలిస్టులను నేరస్తుల్లా చూడటం దురదృష్టకరం
- కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తోందన్న ఆరోపణ
- అరెస్టులను ఉపసంహరించి జర్నలిస్టులను విడుదల చేయాలన్న డిమాండ్

# స్థానిక సంస్థల్లో బీసీలకు బలమైన ప్రతినిధ్యం

నిర్ణయించారు. జనరల్ మహిళల రిజర్వేషన్లు మాత్రం 2019 తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం కేటాయించారు. ఈ ప్రక్రియలో బీసీలకు గణనీయమైన ప్రాధాన్యం లభించింది. మున్సిపాలిటీల్లో బీసీలకు మొత్తం 31.4 శాతం సీట్లు రిజర్వు చేయగా, మున్సిపల్ కార్పొరేషన్లలో 30 శాతం సీట్లు బీసీలకే కేటాయించారు. ఇది స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు ప్రతినిధ్యాన్ని మరింత బలోపేతం చేసే నిర్ణయంగా భావిస్తున్నారు. రాజకీయంగా, సామాజికంగా బీసీల పాత్రను గుర్తిస్తూ తీసుకున్న చర్యగా ప్రభుత్వం దీనిని అభివర్ణిస్తోంది. ముఖ్యంగా 121 మున్సిపాలిటీల్లో చైర్మన్ పదవుల కేటాయింపులో బీసీలకు 38 స్థానాలు దక్కాయి. ఇందులో బీసీ జనరల్‌కు 19, బీసీ మహిళలకు మరో 19 చొప్పున కేటాయింపు జరిగింది. ఈ సమతుల్య పంపిణీ ద్వారా బీసీ మహిళలకు నాయకత్వ అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అదే విధంగా 10 మున్సిపల్ కార్పొరేషన్లలో మొత్తం మూడు మేయర్ పదవులు బీసీలకు రిజర్వు చేయగా, వాటిలో రెండు బీసీ జనరల్‌కు, ఒకటి బీసీ మహిళకు దక్కనుంది. వార్డులు, డివిజన్లు, చైర్‌పర్సన్, మేయర్ పదవులన్నింటినీ ఒకే సమగ్ర నోటిఫికేషన్‌లో ఖరారు చేయడం ద్వారా ఎన్నికల నిర్వహణకు అవసరమైన స్పష్టత ఏర్పడింది. రిజర్వేషన్లపై న్యాయపరమైన సందేహాలకు తావు లేకుండా చట్టబద్ధమైన ఆధారాలతో ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు పురపాలక శాఖ స్పష్టం చేసింది. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదికను పూర్తిగా అమలు చేయడం ద్వారా సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించినట్లు అధికారులు చెబుతున్నారు. స్థానిక సంస్థల్లో రాజకీయ భాగస్వామ్యాన్ని విస్తరించడమే లక్ష్యంగా తీసుకున్న ఈ రిజర్వేషన్లు రానున్న మున్సిపల్ ఎన్నికలపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. ముఖ్యంగా బీసీ వర్గాలకు నాయకత్వ




అవకాశాలు పెరగడం వల్ల గ్రామీణ, పట్టణ స్థాయిలో కొత్త రాజకీయ శక్తులు ఎదిగే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొత్తం మీద ఈ నోటిఫికేషన్ రాష్ట్రంలో స్థానిక స్వపరిపాలన వ్యవస్థలో సామాజిక న్యాయానికి మరో కీలక అడుగుగా నిలుస్తోంది.

# జర్నలిస్టుల అరెస్టులు ప్రజాస్వామ్యానికి మచ్చ

**పండుగపూట ముగ్గురు జర్నలిస్టుల అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం**

**నోటీసులతో విచారణకు పిలవాల్సింది పోయి అర్ధరాత్రి దాడులా వ్యవహారం**

**డీజీపీ జర్నలిస్టులను నేరస్తుల్లా చూడటం దురదృష్టకరం**

**కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తోందన్న ఆరోపణ**

**అరెస్టులను ఉపసంహరించి జర్నలిస్టులను విడుదల చేయాలన్న డిమాండ్**



హైదరాబాద్, జనవరి 14 : తెలంగాణలో ముగ్గురు జర్నలిస్టులను అత్యంత అమానవీయంగా, చట్టవిరుద్ధంగా అరెస్టు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పండుగ వాతావరణం నెలకొన్న సమయంలో జర్నలిస్టులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పాలన తీరును చూస్తే దేశంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ రోజులు గుర్తుకొస్తున్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మీడియా స్వేచ్ఛను అణిచివేసే దిశగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. జర్నలిస్టులను రాష్ట్ర డీజీపీ నేరస్తుల్లా చూడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక స్థంభమని, అలాంటి జర్నలిస్టులపై ఈ రీతిలో చర్యలు తీసుకోవడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. విచారణ అవసరం ఉంటే జర్నలిస్టులకు ముందుగా నోటీసులు ఇచ్చి పిలవాల్సిందని కేటీఆర్ సూచించారు. అర్ధరాత్రి వేళ వారి ఇళ్లకు వెళ్లి అరెస్టులు చేయడం అతిగా వ్యవహరించడమే కాకుండా, భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నంగా భావించాల్సి వస్తుందని అన్నారు. ఇటువంటి చర్యలు ప్రజల్లో ప్రభుత్వంపై అనుమానాలు పెంచుతాయని హెచ్చరించారు. మీడియాను నియంత్రించాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తరహా చర్యలకు పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని తెలిపారు. జర్నలిస్టుల భద్రత, స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మీడియాపై ప్రతీకార ధోరణితో వ్యవహరించడం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. లేకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు.

# ఇన్‌స్టాగ్రామ్ వలలో చిక్కిన బాధితులు దంపతుల బ్లాక్‌మెయిల్ బాగోతం

కరీంనగర్ : సోషల్‌మీడియాను అడ్డంగా పెట్టుకుని అక్రమ దందా సాగించిన ఓ దంపతుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకర్షణీయమైన ఫొటోలు, వీడియోలు పోస్టు చేస్తూ పరిచయాలు పెంచుకున్న మహిళ, తన వలలో పడిన వారితో డబ్బు తీసుకుని ఏకాంతంగా గడిపేది. అదే సమయంలో ఆమె భర్త గుట్టుగా వీడియోలు తీసి, వాటిని ఆధారంగా చూపిస్తూ బెదిరింపులకు పాల్పడేవాడు. ఈ విధంగా రెండేళ్లుగా పలువురిని మోసం చేసిన కరీంనగర్‌కు చెందిన దంపతులను పోలీసులు అరెస్టు చేశారు. మంచిర్యాల జిల్లాకు చెందిన ఈ దంపతులు గత పదేళ్లుగా కరీంనగర్ ఆరెపల్లి ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. భర్త గ్రానైట్, ఇంటీరియర్ డిజైన్ వ్యాపారం నిర్వహించగా, భార్య యూట్యూబ్ చానల్ నడుపుతోంది. వ్యాపారంలో నష్టాలు రావడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో సోషల్‌మీడియా వేదికగా పథకం రచించారు. మహిళకు ఇన్‌స్టాగ్రామ్‌లో వెయ్యికి పైగా ఫాలోవర్స్ ఉండటంతో, ఆ పరిచయాలను ఆసరాగా చేసుకుని అక్రమ కార్యకలాపాలకు పాల్పడ్డారు. ఆమె పోస్టులు చూసి ఆకర్షితులై సంప్రదించిన వారిని ఇంటికి లేదా ఇతర ప్రదేశాలకు పిలిచి, ముందుగా డబ్బు తీసుకునేవారు. ఆ సమయంలో భర్త రహస్యంగా వీడియోలు రికార్డ్ చేసేవాడు. అనంతరం ఆ వీడియోలను బయటపెడతామంటూ బెదిరిస్తూ భారీగా డబ్బులు వసూలు చేసేవారు. ఈ బ్లాక్‌మెయిల్ దందాలో వ్యాపారులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, యువకులు పలువురు బాధితులుగా మారినట్లు పోలీసులు గుర్తించారు. వసూలు చేసిన డబ్బుతో దంపతులు విలువైన ఆస్తులు కూడబెట్టారు. సుమారు రూ.65 లక్షల విలువైన ప్లాట్, ఖరీదైన ఫర్నిచర్, రూ.10 లక్షల కారును కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. మహిళకు తన ఫాలోవర్స్‌లో సుమారు వంద మందితో పరిచయాలు ఉన్నట్టు పోలీసుల విచారణలో తేలింది. ఇటీవల కరీంనగర్‌కు చెందిన ఓ వ్యక్తిని ఈ దంపతులు మరింతగా వేధించారు. గతంలో అతడి నుంచి సుమారు రూ.14 లక్షల వరకు వసూలు చేసిన దంపతులు, మరోసారి రూ.5 లక్షలు ఇవ్వాలని బెదిరింపులకు దిగారు. డబ్బు ఇవ్వకపోతే



వీడియోలను బహిర్గతం చేస్తామని, ప్రాణహానీ చేస్తామని కూడా హెచ్చరించారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు, సమర్పించిన ఆధారాల మేరకు కేసు నమోదు చేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులైన దంపతులను అరెస్టు చేశారు. వారి నుంచి కారు, మొబైల్ ఫోన్లు, నగదు, చెక్కులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించినట్లు అధికారులు తెలిపారు.

# తొలిరోజే కోడి పందేలలో కోట్ల రూపాయల లావాదేవీలు

జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచే పందెగాళ్లు పలు చోట్ల వాటికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో రాయలసీమ జిల్లాలతో పాటు తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి భారీగా కార్లలో తరలివచ్చుటంతో బరుల వద్ద ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. ఏలూరు జిల్లాలో దుగ్గిరాల, మీర్జాపురం, చేబ్రోలు, గొల్లగూడెం, కొయ్యలగూడెం, కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి, చింతలపూడి, పోలవరం ప్రాంతాలు, డెల్టాలో భీమవరం, పాలకొల్లు, నరసాపురం, తాడేపల్లిగూడెం, తణుకు నియోజకవర్గాల్లో వందల సంఖ్యలో బరులు ఏర్పాటు చేసి పందేలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు, చింతమనేని ప్రభాకర్, కామినేని శ్రీనివాస్, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, గంటా శ్రీనివాసరావు, ఎంపీ సానా సతీష్‌బాబు బరుల వద్ద కనిపించారు. తెలంగాణ ఎమ్మెల్యేలు కనకయ్య, ఆదినారాయణ హాజరై పందేలు తిలకించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనూ కోళ్లు కత్తులు దూశాయి. డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో బుధవారం 90కు పైగా బరుల్లో దాదాపు 10 వేల పందేలు జరిగినట్లు అంచనా. కోడి పందేలు, గుండాట, కోతముక్కల్లో రూ.100 కోట్లకు పైగా చేతులు మారినట్లు అంచనా. ఐ.పోలవరం మండలం మురమళ్లలోని భారీ బరి వద్ద బుధవారం 25 పందేలు నిర్వహించారు. రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు పందేలు సాగాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో కోడి పందేలతో పాటు పెద్దఎత్తున కోతముక్క, గుండాట తదితరాలు నిర్వహించారు. విజయవాడ రూరల్, ఉప్పులూరు, కేసరపల్లి, విస్సన్నపేట, ఈడుపుగల్లు,



గొడవర్రు, తిరువూరు, కంకిపాడు, ఆకునూరు, కాటూరు, గుడ్లవల్లేరు, గుడివాడ, మచిలీపట్నం తదితర ప్రాంతాల్లో పందేలు కాశారు. కోడి పందేల కంటే కోతముక్కలు, గుండాట, లోనాబయట, కాయ్‌రాజా కాయ్ వంటి జూద క్రీడల్లోనే రూ.కోట్లు చేతులు మారాయి. గన్నవరం పరిధిలోని కేసరపల్లిలో పందెగాళ్లను ఆకట్టుకునేందుకు మూడు కార్లను బహుమతిగా పెట్టారు.

# కాళేశ్వరం మూడో టీఎంసీకి పునర్వినియోగ యోచన

కొండపోచమ్మ సాగర్‌లకు వేగంగా తరలించే అవకాశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ క్రమంలో గతంలో చేపట్టిన మూడో టీఎంసీ పనులను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలన్న ఆలోచన ముందుకు వచ్చింది. ఇప్పటికే చేసిన ఖర్చు ఎంత, మిగిలిన పనులు పూర్తయ్యేందుకు ఇంకా ఎంత వ్యయం అవసరం, పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలంటే ఎలాంటి సాంకేతిక చర్యలు అవసరం అనే అంశాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖను ఆదేశించినట్లు సమాచారం. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పారిశ్రామిక అవసరాలు, తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్ ప్రణాళికలు రూపొందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు నీటిని తరలించే పనులు కొనసాగుతున్నాయి. నగరానికి సమీపంలో ఉన్న మల్లన్నసాగర్‌లో పెద్ద ఎత్తున నీటి నిల్వకు అవకాశం ఉండటంతో దాన్ని వ్యూహాత్మకంగా వినియోగించుకోవాలన్న ఆలోచన బలపడింది. తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు, అక్కడి నుంచి మల్లన్నసాగర్‌కు నీటిని సరఫరా చేసి భవిష్యత్ అవసరాల కోసం నిల్వలు ఏర్పాటుచేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. హైదరాబాద్‌కు విద్యుత్ గ్రిడ్ మాదిరిగా ఒక వాటర్ గ్రిడ్ ఉంటే నగర అవసరాలు సుస్థిరంగా తీర్చవచ్చని సీఎం అభిప్రాయపడినట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా వాటర్ గ్రిడ్‌కు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలతో రావాలని నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జాను సీఎం ఆదేశించినట్లు తెలిసింది. అదేవిధంగా కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులు అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేసినట్లు సమాచారం. గతంలో కుంగుబాటు, ఇతర లోపాలతో బయటపడ్డ బ్యారేజీలను సక్రమంగా పునరుద్ధరించకపోతే ప్రభుత్వానికి తలనొప్పి అయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారని తెలుస్తోంది. పునరుద్ధరణకు ఎంపిక చేసే డిజైనర్ సంస్థ విషయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని, డిజైన్లను కేంద్ర జలసంఘానికి పంపించి పూర్తిస్థాయి నిర్ధారణ అనంతరమే పనులు చేపట్టాలని సూచించినట్లు సమాచారం.

# మహిళలను కించపరిస్తే దేశానికే నష్టం: సీపీ సజ్జనార్

నడిపిస్తూ సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్న మహిళలపై దాడులు చేయడం ప్రగతిపై దాడులేనని స్పష్టం చేశారు. భారతీయ సంప్రదాయం చెప్పే 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః' అనే సూక్తిని గుర్తు చేస్తూ, మహిళలకు గౌరవం ఉన్న చోటే అభివృద్ధి ఉంటుందన్నారు. మహిళలను గౌరవించని సమాజం తన భవిష్యత్తునే కోల్పోతుందని హెచ్చరించారు. ముందుండి నడిపిస్తున్న మహిళలను కించపరచడం దేశానికే నష్టమని పేర్కొంటూ, మహిళలపై అవమానం, వివక్ష, చరిత్ర హననం ఇకపై సహించబోమన్నది స్పష్టమైన సందేశమని తెలిపారు. 'ది ఫ్యూచర్ ఈజ్ ఫీమేల్ల' అంటూ ఆ భవిష్యత్తు గౌరవంతోనే నిర్మితమవుతుందని, అవమానంతో కాదని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.

# ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టు పర్వం

ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. విచారణలో భాగంగా ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్‌ను శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో సిట్ అదుపులోకి తీసుకోగా, రిపోర్టర్లు సుధీర్, పరిపూర్ణాచారిలను బషీరాబాగ్‌లోని సీసీఎస్‌కు తరలించి సుదీర్ఘంగా విచారించారు. విచారణ అనంతరం పరిపూర్ణాచారికి నోటీసులు జారీ చేయగా, రమేశ్, సుధీర్‌లను న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా బుధవారం జూబ్లీహిల్స్‌లోని ఎన్టీవీ కార్యాలయంలో సిట్ బృందం తనిఖీలు నిర్వహించింది. కథనాల తయారీకి ఉపయోగించిన కంప్యూటర్లు, స్క్రిప్టులు, ఇతర సాంకేతిక వివరాలపై సమాచారం కోరగా ఛానెల్ సిబ్బందితో కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు విచారణకు సహకరించాలని కోరుతూ యాజమాన్యానికి లేఖ అందజేశారు. అనంతరం ఒక సీపీయూను, సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల సమయంలో కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మంగళవారం రాత్రి ఎన్టీవీ సీఈవో నివాసానికి సిట్ వెళ్లినా ఆయన అందుబాటులో లేకపోవడంతో తిరిగి వెళ్లినట్లు సమాచారం. మరికొన్ని ఛానెల్స్, డిజిటల్ మీడియా ప్రతినిధులను సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందన రాలేదని పోలీసులు తెలిపారు. ఈ పరిణామాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో మీడియాతో మాట్లాడుతూ, విచారణకు పిలిచినప్పుడు హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు. ఒక జర్నలిస్టు విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నించిన నేపథ్యంలోనే సోదాలు చేపట్టాల్సి వచ్చిందన్నారు. తప్పు చేయకపోతే భయపడాల్సిన అవసరం లేదని, దర్యాప్తులో సహకరించని వారిని ఎక్కడున్నా చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు. అరెస్టులపై కొందరు నిరంకుశత్వం అంటూ విమర్శలు చేస్తున్నారని, అయితే చట్టబద్ధమైన విచారణ జరుగుతున్నప్పుడు ఎవరికీ మినహాయింపు ఉండదని సజ్జనార్ తేల్చిచెప్పారు. మహిళల గౌరవాన్ని హరించేలా జరిగిన ఘటనలపై ప్రభుత్వం, పోలీస్ వ్యవస్థ సీరియస్‌గా వ్యవహరిస్తోందని, ఈ కేసులో విచారణ మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని అధికారులు సూచిస్తున్నారు.

# తక్షణమే ఇరాన్‌ను వీడండి

**భారతీయులకు రాయబార కార్యాలయం కీలక సూచనలు**

ఇరాన్‌లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతోన్న ఆందోళనల కారణంగా అక్కడ మారణహోమం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. వేలాది మంది మృతి చెందగా, అందులో ఆందోళనకారులు 1,850 మంది, భద్రతా దళాల సిబ్బంది 135 మంది ఉన్నారు. ఆందోళనలతో సంబంధం లేని వారు కూడా పదుల సంఖ్యలో మరణించారు. ఆ దేశంలో ఎస్ఎంఎస్‌లు, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. ఇరాన్‌లో ఆందోళనలు తీవ్ర హింసాత్మకంగా మారుతున్న నేపథ్యంలో ఆ దేశంలో నివసిస్తున్న భారతీయులను అక్కడి భారత రాయబార కార్యాలయం అప్రమత్తం చేసింది. అందుబాటులో ఉన్న రవాణా మార్గాల ద్వారా ఇరాన్‌ను వీడాలని సూచించింది. "ఇరాన్‌లోని భారత పౌరులు (విద్యార్థులు, పర్యాటకులు, వ్యాపారవేత్తలు) అందుబాటులో ఉన్న విమానాల ద్వారా వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లిపోవాలి" అని పేర్కొంది. తీవ్రమవుతున్న ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనల కారణంగా టెహ్రాన్‌తో సహా ఇరాన్‌లోని పలు నగరాల్లో పరిస్థితి మరింత దిగజారిందని రాయబార కార్యాలయం హెచ్చరించింది. నిరసన ప్రదేశాలకు దూరంగా ఉండాలని, జాగ్రత్తగా ఉండాలని సూచించింది. రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదించాలని భారతీయ పౌరులు, భారత సంతతికి చెందిన వ్యక్తులకు తెలిపింది. ఆకస్మిక తరలింపు లేదా అత్యవసర ప్రయాణానికి సిద్ధంగా ఉండాలని తెలిపింది. తక్షణ సహాయం కోసం రాయబార కార్యాలయం అత్యవసర సంప్రదింపు ఫోన్ నెంబర్లను, అధికారిక ఈ-మెయిల్ ఐడీని పంచుకుంది. హెల్ప్‌లైన్ నెంబర్లు 98-9128109115, 98-9128109109, 98-9128109102, 98-9932179359 కాగా, ఈ-మెయిల్ ఐడీ cons.tehran@mea.gov.in లను పంచుకుంది. తదుపరి నోటీసు వచ్చే వరకు ఆ దేశానికి ప్రయాణం చేయవద్దని భారత విదేశాంగ శాఖ కూడా సూచించింది. విదేశాంగ శాఖ ఇంతకుముందు కూడా ఇలాంటి నోటీసు జారీ చేసింది.

# పిండివంటల ఘుమఘుమలు



హైదరాబాద్, జనవరి 14: సంక్రాంతి అంటేనే పిండివంటల ఘుమఘుమలు నోరూరిస్తుంటాయి. నగరంలో గాలిపటాలు ఎగురవేయడంతో పాటు ఇంట్లో తయారు చేస్తున్న పిండివంటలతో సంక్రాంతి పండుగ ఎంతో హుషారుగా నిర్వహిస్తుంటారు. కాలక్రమంలో రెడీమేడ్ పిండివంటలు అందుబాటులోకి రావడంతో క్షణాల్లో కొనుగోలు చేస్తూ పండుగలు చేసుకుంటున్నారు. మరికొందరి ఇంట్లో తయారీకి సిద్ధమైపోయారు. ఈ నేపథ్యంలో నోరూరించే తెలంగాణ రుచులు పేరుతో మార్కెట్లో రుచిచూపించడానికి పిండివంటలు సిద్ధంగా ఉన్నాయి. అభిరుచులకు అనుగుణంగా తెలంగాణ రుచుల పిండి వంటలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. తెలంగాణ పిండివంటలు ముందస్తు ఆర్డర్లు ఇచ్చి తెచ్చుకుంటున్నారు. దీనికితోడు తెలంగాణ పిండివంటలను వినియోగదారులకు పరిచయం చేస్తుండటంతో ప్రజలు ఆక ర్షితులై ఎంతో మక్కువతో కొనుగోలు చేస్తున్నారు. పండుగకు ప్రత్యేకంగా సకినాలు, అరిసెలు, నువ్వుల లడ్డూలు, పల్లీ చెక్కలు, జంతికలు, చేగోడీలు, బూందీ లడ్డూలు తదితరవి రూ.300-500వరకు కేజీ చొప్పున అందుబాటులో ఉన్నాయి.

### సేల్స్ బాగున్నాయి

తెలంగాణ పిండివంటలు పండుగల సందర్భంగా విశేషంగా అమ్ము డుపోతున్నాయని, సంక్రాంతి పండుగకు మాత్రం గిరాకీ అధికంగా ఉంటుందని తిలక్ నగర్ లోని తెలంగాణ పిండి వంటలు యజమాని ప్రదీప్ రావు తెలిపారు. పిండివంటలతో పాటు నువ్వుల లడ్డులు, పల్లీ చెక్కలు తదితర పదార్థాల సేల్స్ అధికంగా ఉంటాయి. మార్కెట్లో ఎన్నో విధాల తినే వస్తువులు ఉన్నప్పటికీ సంక్రాంతి పండుగకు మాత్రం పిండివంటలు అధికంగా అమ్ముడుపోతాయని ఆయన పేర్కొన్నారు.









ఉప్పల్ హెచ్ ఎం డి ఎ లేఔట్ లో భోగి మంటలు వేస్తున్న ఉప్పల్ హెచ్ఎండిఏ లే వాకర్స్ తో ఉప్పల్ మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ తెలకల మోహన్ రెడ్డి, సాయిబాబా కాలనీ ప్రెసిడెంట్ లెక్కల అంజిరెడ్డి, తదితర వాకర్స్ సభ్యుల దృశ్యం. ఈ సందర్భంగా వాకర్స్ కమిటీ సభ్యులు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. - ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి )

## యాదగిరిగుట్ట దర్శనానికి విచ్చేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి



వాయిస్ టుడే:- యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, స్వామివారి తన ఇలవేల్పు అని ప్రతి సంవత్సరం స్వామివారిని దర్శించు కుంటానని తెలిపారు. దేశంలో యువత ఎక్కువగా ఉంది తెలంగాణలో చాలామంది యువత పెడదోవన పడుతున్నారు వాళ్ళందర్నీ డాక్టర్లుగా ఇంజనీర్లుగా తీర్చిదిద్దడానికి తాను కృషి చేస్తున్నానని విద్యాసంస్థల ద్వారా ఎంతో మంది మేధావులను వెలికి తీయడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచంలోనే యాదాద్రి పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని అన్నారు.



## సంక్రాంతి పండుగ ఎంతో విశిష్టమైనది
### బీజేపీ నేత చింతల రామచంద్రారెడ్డి

హైదరాబాద్: జనవరి 14;( వాయిస్ టూ డే): సంక్రాంతి పండుగకు ఎంతో విశిష్టత ఉందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ సిటీ వైస్ ప్రెసిడెంట్ పందిర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి మహిళలకు బహుమతులు అందజేశారు.మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బస్తివాసులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంత్రి పురస్కరించుకొని ప్రభుత్వ కళాశాల మైదానంలో గాలిపటాలు ఎగురవేయడం సంతోషకరం
### - యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉత్కూరి అశోక్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి ):- భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో సంక్రాంతి, భోగి పండుగ పురస్కరించుకొని ప్రభుత్వ కళాశాల మైదానంలో గాలిపటాలు ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉత్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలకు, అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు అని రైతులు ఆరుగాలం శ్రమించిన పంట వారి ఇంటికి చేరడం సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడం ద్వారా ప్రజలు ఎంతో సంతోషంతో సంక్రాంతి పండుగ జరుపుకుంటారని మొదటిరోజు భోగి వీధులలో భోగిమంటలతో ప్రతి ఇంటి ముందు ముగ్గులు గొబ్బెమ్మలు వేసి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవరోజు కనుమ రైతుల పండుగలో గోవులను అందంగా అలంకరించుకొని పూజిస్తారని, ఈ దేశంలో జరుపుకునే ఏ పండుగలోనైనా ఈ దేశ ఇతిహాసాలతో అలాగే ప్రకృతిని ఆరాధించే విధంగా ప్రజల జీవనశైలిలో భాగమని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు నార్ల నర్సింగరావు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి సుందర్ రెడ్డి,పట్నం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, దుర్గాప్రతి లక్ష్మీనారాయణ,మంగు నరసింహారావు, కొల్లోజు సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, రత్నపురం శ్రీశైలం, కొలిచెలిమా మల్లికార్జున్, నరాల రమేష్, కానుకుంట్ల రమేష్, నువ్వుల నరసింహ, నరాల రాజు, ఎదగాని సంతోష్,రాజు చరీ, లోకేష్, కానుకుర్తి నవీన్,పటిరాజు, పాల్గొన్నారు.



## వెంకటాపురంలో వైభవంగా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం,వెంకటాపురంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు బ్రాహ్మణులు వేద మంత్రంతో చరణాలతో రంగనాథస్వామివారి కల్యాణోత్సవం కళ్యాణతంతును కమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ కర్రే కరుణాకర్ మాధవి. వెంకటాపురం గ్రామ వార్డు సభ్యులు. గ్రామస్తులు, మండలంలో వివిధ గ్రామాల యువకులు, బోయిని నాగరాజు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్‌లో ఘనంగా సంక్రాంతి భోగిమంటల వేడుకలు
### -- అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి

కూకట్ పల్లి; జనవరి 14(వాయిస్ టుడే): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్లో భోగిమంటల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నివాసితులు సంప్రదాయ పద్ధతుల్లో భోగిమంటలు వేసి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, మాజీ అధ్యక్షులు బండి మధుసూదన రెడ్డి, ఉపాధ్యక్షులు కృపాకర్ రెడ్డి, సభ్యులు కుమార్, సురేందర్ రెడ్డి, రామకృష్ణ, బొల్లం వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, అరవింద్, జయంత్పాల్గొన్నారు. అందరూ కలిసి సంబురాలు జరుపుకుంటూ పరస్పరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం వల్ల కాలనీలో పండుగ వాతావరణం నెలకొని ఐక్యత మరింత బలపడిందని పాల్గొన్నవారు తెలిపారు.



## కమ్యూనిస్టులు ఏకమైతే అధికారం చేపట్టడం అసాధ్యమేమి కాదు
### సిపిఐ పాటల సిడి ఆవిష్కరణ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి

హైదరాబాద్,జనవరి 14: కమ్యూనిస్టులంతా ఏకమైతే అధికారం చేపట్టడం అసాధ్యమేమి కాదని, ఇందుకు కలిసికట్టుగా ముందుకు సాగుదామని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి వామపక్ష పార్టీలకు పిలుపునిచ్చారు. ఈనెల 18వ తేదీన ఖమ్మంలో నిర్వహించనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఐ శత వసంతాల ప్రస్థానం సందర్భంగా తెలంగాణ అభ్యుదయ రచయిత సంఘం (అరసం) ఆధ్వర్యంలో కవి గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ రచించిన " చలో ఖమ్మం" ఆరు గీతాలతో కూడిన సిడిని పల్లా వెంకట రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూం భవన్ లో బుధవారం అరసం కార్యనిర్వాహక కార్యదర్శి కెవిఎల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాప రెడ్డి, ఉజ్జని రత్నాకర్ రావు, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, ప్రముఖ సినీ దర్శకులు బాజ్జీ, పాటల రచయిత గడ్డమీది చంద్రమోహన్ గౌడ్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అద్యక్షులు కె.శ్రీనివాస్, ఎ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్లీ ఉల్లా ఖాద్రీ, అరసం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు సుదర్శన్, ప్రజానాట్య మండలి నాయకులు పి. వెంకటచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ నాడు జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో సిపిఐ, ప్రజా సంఘాలు సముచిత స్థానాన్ని పోషించారని పేర్కొన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలన్న నినాదంతో మొక్కవోని దీక్షతో ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ అని, ఆ తర్వాత దేశ అభివృద్ధిలో ప్రజల ఆర్థిక స్వావలంభన కోసం సంక్షేమ పథకాల అమల్లో కూడా పార్టీ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ ఉద్యమ చరిత్రతో గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ పాటలను రచించడం అభినందనీయమన్నారు. కందిమళ్ల ప్రతాప రెడ్డి మాట్లాడుతూ అక్షర జ్ఞానం లేని ప్రజల్లో తమ పాటలు, రచనల ద్వారా చైతన్యం నింపిన ఘన చరిత్ర ఇప్టా, ప్రజానాట్య మండలిదేనని అన్నారు. ఈ దేశంలో సినీ రంగం వెల్లుగోందడానికి ఇప్టానే కారణమని ఆయన తెలిపారు. కవులు కళాకారులు తమ పాటలు, రచనల ద్వారా ప్రజలను మరింత చైతన్యపర్చేవిధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బాజ్జీ మాట్లాడుతూ కొంత మంది దోపిడీదారులకు, పెట్టుబడిదారులకు నిలయమైన సినీ రంగంలో నిలదొక్కుకుని మొక్కవోని దీక్షతో తనకు పోరాటం చేసే శక్తిని ఇచ్చింది ప్రజానాట్యమండలేనని అన్నారు. కార్యక్రమంలో గాయకులు డాక్టర్ సూర్యప్రకాశ్, ఆరెల్లి రవి, హేమలత తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌ని సందర్శించిన జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా ఌా ఆకాంక్ష యాదవ్ సార్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అలాగే ఎస్పీగా ప్రమోషన్ వచ్చినందు నా..నూతన సంవత్సర క్యాలెండర్ అలాగే యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రసాదం ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది..




## యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గట్టి పోటీ

(వాయిస్ టుడే) యాదగిరిగుట్ట : యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ ఈరోజు భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టిన ఘనత నరేంద్ర మోడీ ది వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పట్టణ ప్రజలను కోరుతున్నాం పట్టణంలో కూడా ఎన్నో ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వ పథకాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి మీరు ఓటు వేసి మా కార్యకర్తలను ఆశీర్వదిస్తే మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాం పట్టణంలోని అన్ని వార్డుల్లో బిజెపి పోటీ చేస్తుంది ఏ పార్టీతో పొత్తు పెట్టుకుని ఆలోచన బీజేపీకి లేదు కేవలం డబ్బు , మద్యం ఆశ చూపించి కొందరు వ్యక్తులు గెలవాలని చూస్తున్నారు అలాంటి వారికి దూరంగా ఉండి నిజాయితీగా పని చేసే వారిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు కచ్చితంగా యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ బీజేపీ కైవసం చేసుకుంటుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు .ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి ,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ ,జిల్లా భానుచందర్ ,కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ ,పలుగుల సురేష్ ,సీనియర్ నాయకులు లెంకల పల్లి శ్రీనివాస్,బందరపు మల్లేష్ ,బోడ సురేష్ ,శివరాత్రి శ్రీశైలం ,ఆకుల దేవేందర్ ,వంశీ ,అనిల్ ,శివ, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
గురువారం 15 జనవరి 2026



## పది సంవత్సరాలుగా హిందూ సంప్రదాయ సంస్కృతికి ప్రతికగా ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషకరం

**– జనని ఫౌండేషన్ అధ్యక్షులు పడమటి జగన్మోహన్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..(వాయిస్ టుడే ప్రతినిధి ) :- జనని ఫౌండేషన్ అధ్యక్షులు పడమటి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన ప్రతి సంవత్సరం లాగే సంక్రాంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొనగా, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే సేవ కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని గడచిన పది సంవత్సరాలుగా సంప్రదాయ సంస్కృతికి ప్రతిగాక ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని రానున్న రోజులలో కూడా ఇలాగే ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి దీక్షిత రెండో బహుమతి హారిక మూడో బహుమతి లిఖిత గెలుపొందారు. పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆగేశ్వర్ బిజెపి సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్రావు, కరిపే నర్సింగరావు జిల్లాప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, సత్యనారాయణ రెడ్డి, జ్ఞాన ప్రకాష్ రెడ్డి,బాలేశ్వర్, బిజెపి నాయకులు బందార్లపు లింగస్వామి వైజయంతి నల్ల మాస వెంకటేశ్వర్లు, రత్నపురం శ్రీశైలం,పట్నం కపిల్,మల్యాల వేణుమాధవ్, కొల్లోజు సతీష్ వేణుమాధవ్ మల్లారెడ్డి కాముని వీరన్న బండారు కార్తీక్ కల్లూరిజాంగిర్,కవిత,షమంత, కాలభైరవా, శ్రీనివాస్ జబ్బర్ బాయ్, తుమ్మల నాగేష్ ఉషా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీలలో ప్రథమ విజేతగా నిలిచిన రమ్యకు పదివేల రూపాయల బహుమతిని అందజేసిన పట్టణ సీఐ రమేష్, మాజీ కౌన్సిలర్ ప్రమోద్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..( వాయిస్ టుడే ప్రతినిధి):- ముగ్గుల పోటీలలో ప్రథమ విజేతగా నిలిచిన రమ్యకు పదివేల రూపాయల బహుమతిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ కౌన్సిలర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, ముఖ్య అతిథులుగా వచ్చిన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ లు విజేతలకు బహుమతులు అందజేశారు. భువనగిరి పట్టణంలోని 10 26 వార్డులకు సంబంధించిన మహిళ మణులందరికీ హౌసింగ్ బోర్డ్ భక్త భజన మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ముగ్గుల పోటీని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ విచ్చేయడం జరిగింది. మొదటి బహుమతిగా రమ్య పదివేల రూపాయలు రెండవ బహుమతిగా పూజిత 5000 రూపాయలు మూడవ బహుమతిగా ఐ.గీత 3500 4 బహుమతిగా క్రితిక 3000 ఐదవ బహుమతిగా +.కవిత 2500రూపాయలతో పాటు కన్సోలేషన్ బహుమతులుగా యాదమ్మ,భానుశ్రీ,లిఖిత ముగ్గురికి మూడు వేల రూపాయలు చొప్పున కాంగ్రెస్ పార్టీ నాయకులు బింగి నరేష్ సౌజన్యంతో క్యాష్ ప్రైజ్ అందజేయడం జరిగింది.

ముగ్గుల పోటీలలో సుమారు 135 మంది మహిళలు పాల్గొనగా 8 మందిని ప్రత్యేక బహుమతులుగా ఎంపిక చేసి మిగిలిన వారికి కన్సోలేషన్ బహుమతిగా ప్రతి ఒక్కరికి పండుగ సందర్భంగా చీరను అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రె జహంగీర్, దొనకొండ వనిత మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, కాంగ్రెస్ నాయకులు బింగి భిక్షపతి వార్డు అధ్యక్షులు అమానతుల్లా , శీలం క్రాంతి రెడ్డి, చెన్న శ్రీనివాస్ , హీరేకార్ శివ, చెన్న సందీప్,నితిన్ భూపాల్ రెడ్డి, కవిత, తదితరులు పాల్గొన్నారు.



## హిందూ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాల వారికి తెలపాలి

**– శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు**

కూకట్ పల్లి;జనవరి 14(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్బీ కాలనీ 3వ ఫేజ్ రమ్య గ్రౌండ్ లో తెల్లవారుజామున భారీ ఎత్తున బోగి మంటలు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడా లేనటువంటి భోగి మంటలు రమ్యగ్రౌండ్లో వేయటం ఎంతో సంతోషంగా ఉందని, 10 అడుగుల విస్తీర్ణంతో 30 అడుగుల ఎత్తులో ఈ భోగి మంటలు వేదికని తయారు చేయడం జరిగిందని. పూజా కార్యక్రమాలు నిర్వ హించి నైవేధ్యాన్ని భోగిమంటలకు సమర్పించామని, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా కుటుంబ సమేతంగా భోగి మంటల కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారని, హిందూ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాల వారికి తెలియచెప్పడం కొరకు వాటిని కొనసాగింపుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, నాలుగు సంవత్సరాల నుంచి ఈ భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు, ప్రధాన కార్యదర్శి కాముని నర్సింహారెడ్డి, జాయింట్ సెక్రెటరీ వాసిరెడ్డి లక్ష్మి నారాయణ, రమ్యగ్రౌండ్ మిత్రబృందం సభ్యులు అయినంపూడి శివ సత్యనారాయణ, మోర్ల రామకృష్ణ, షేక్ సత్తార్, కొల్లా శంకర్, ఎలమంచిలి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, బండారుపల్లి శ్రీనివాసరావు, ముప్పాళ్ళ సాంబశివరావు, గౌరవరపు హనుమంతరావు, రఘురామ్, లింగినేని భాను, పెండేల వెంకట కోటేశ్వరరావు, గోనెల దొరబాబు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# అమెరికా మున్నూరు కాపు సంఘానికి తొలి మహిళా అధ్యక్షురాలి ఎన్నిక





## 2026-2027 నూతన కార్యనిర్వాహక కమిటీ ప్రకటింపు

న్యూజెర్సీ / ఉత్తర అమెరికా, జనవరి 4: ఉత్తర అమెరికా వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు మరియు తెలుగు కుటుంబాలకు సేవలందిస్తున్న ప్రముఖ లాభాపేక్షలేని సంస్థ మున్నూరు కాపు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (మీూచీూ) 2026--2027 కాలానికి నూతన అధ్యక్షురాలు, కార్యనిర్వాహక కమిటీ మరియు బోర్డు ట్రస్టీలను ఎన్నుకుంది.

ఆదివారం, జనవరి 4, 2026 రాత్రి 9:00 గంటలకు (జూూ) జూమ్ వేదికగా నిర్వహించిన బోర్డు సమావేశంలో ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా పూర్తయ్యాయి.

### సంస్థ చరిత్రలో తొలి మహిళా అధ్యక్షురాలి ఎన్నిక

న్యూజెర్సీకి చెందిన రమ ముడిచింతల మీూచీూ నూతన అధ్యక్షురాలిగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. పదవీ విరమణ చేసిన అధ్యక్షుడు రమేష్ మాగంటి నుండి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ప్రెసిడెంట్-ఎలెక్ట్‌గా సేవలందించిన రమ ముడిచింతల, బోర్డు ఆమోదంతో అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. MANA స్థాపన అనంతరం మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికైన తొలి వ్యక్తిగా ఆమె పేరు సంస్థ చరిత్రలో నిలిచింది.

సంస్థలో గతంలో మహిళా చైర్, ట్రస్టీ, కోశాధికారి (ట్రెజరర్) వంటి కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన అనుభవం ఆమెకు ఉంది. నూతన అధ్యక్షురాలు మరియు ట్రస్టీలకు మీూచీూ బోర్డు చైర్ రమేష్ నల్లవోలు ప్రమాణ స్వీకారం చేయించారు.

### బోర్డు ట్రస్టీలు 2026-2027

సంస్థ పరిపాలనను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఖాళీగా ఉన్న మరియు పదవీ విరమణ చేసిన స్థానాల్లో ఆరుగురు కొత్త ట్రస్టీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారు:

**ధీరజ్ అకుల – డల్లాస్, టెక్సాస్**

**నంద చట్ల – అట్లాంటా, జార్జియా**

**రవీందర్ కొల్లూరి – వాషింగ్టన్ డీసీ**

**రామ్ గోపాల్ ఉప్పుల – డెట్రాయిట్, మిషిగన్**

**దీపిక మరిశెట్టి – సాన్ ఫ్రాన్సిస్కో, కాలిఫోర్నియా**

**ప్రశాంత్ పసుపుల – ఫిలడెల్ఫియా, పెన్సిల్వేనియా**

ఈ ట్రస్టీలు 2026--2027 కాలానికి రెండు సంవత్సరాలపాటు సేవలందించనున్నారు. సంస్థ బైలాస్ ప్రకారం వారి పదవీకాలాన్ని పొడిగించే అవకాశం కూడా ఉంటుంది. ప్రస్తుతం మీూచీూ బోర్డులో మొత్తం 15 మంది ట్రస్టీలు ఉన్నారు.

### ప్రెసిడెంట్-ఎలెక్ట్ ప్రకటన

బోర్డు ఏకగ్రీవ నిర్ణయంతో ధీరజ్ అకుల ను వైస్ ప్రెసిడెంట్ / ప్రెసిడెంట్-ఎలెక్ట్‌గా ఎన్నుకున్నారు. ఆయన 2028--2029 కాలానికి మీూచీూ అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్నారు.

### అధ్యక్షురాలి తొలి ప్రసంగం

తన తొలి ప్రసంగంలో రమ ముడిచింతల మాట్లాడుతూ.. "MANA అధ్యక్షురాలిగా సేవ చేసే అవకాశం లభించడం గర్వకారణం. ఈ సంస్థ మా జీవితాల్లో ఒక కుటుంబంలా మారింది" అని అన్నారు.

తెలుగు సంస్కృతి, కుటుంబ విలువలు, ఐక్యత, అభివృద్ధిని కొనసాగిస్తూ,

ఇమ్మిగ్రేషన్ అవగాహన కార్యక్రమాలు

వ్యాపార, రియల్ ఎస్టేట్ వృత్తిపరమైన వర్క్‌షాపులు

మహిళా, యువత సాధికారిత కార్యక్రమాలు

వివాహ పరిచయ వేదికలు

ఆరోగ్య మరియు సంక్షోభ సమయాల్లో సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రాంతీయ మరియు ఆన్‌లైన్ ఈవెంట్స్ ద్వారా మున్నూరు కాపు కుటుంబాలను అనుసంధానిస్తామని తెలిపారు. అందరినీ కలుపుకుంటూ బలమైన మీూచీూ నిర్మాణానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని పేర్కొన్నారు.

### ప్రెసిడెంట్-ఎలెక్ట్ సందేశం

ప్రెసిడెంట్-ఎలెక్ట్ ధీరజ్ అకుల మాట్లాడుతూ, బోర్డు ట్రస్టీలు మరియు అధ్యక్షురాలిపై కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తర అమెరికా వ్యాప్తంగా మున్నూరు కాపు కుటుంబాలను ఏకం చేయడం, విద్య, సాధికారత, సేవా కార్యక్రమాలు, వ్యక్తిగత మరియు వృత్తి అభివృద్ధికి బలమైన వేదిక అందించడమే మీూచీూ లక్ష్యమని చెప్పారు. సభ్యత్వ వృద్ధి, సభ్యుల భాగస్వామ్యం, ప్రాంతీయ కార్యక్రమాల విస్తరణతో పారదర్శక నాయకత్వాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

### కార్యనిర్వాహక కమిటీ -- 2026--2027

**వైస్ ప్రెసిడెంట్ / ప్రెసిడెంట్-ఎలెక్ట్: ధీరజ్ అకుల**

**సెక్రటరీ: రవీందర్ కొల్లూరి**

**కోశాధికారి (ట్రెజరర్): నంద చట్ల**

**జాయింట్ సెక్రటరీ: ప్రశాంత్ పసుపుల**

2024--2025 కాలంలో అంకితభావంతో సేవలందించిన అవుట్‌గోయింగ్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు మరియు ట్రస్టీలకు మీూచీూ బోర్డు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

### MANA గురించి

మున్నూరు కాపు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (మీూచీూ) భారతదేశం వెలుపల మున్నూరు కాపు కుటుంబాలకు అంకితమైన మొదటి మరియు ఏకైక లాభాపేక్షలేని సంస్థ.

ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, నాయకత్వ అభివృద్ధి మరియు సమాజ సేవల ద్వారా ఉత్తర అమెరికా వ్యాప్తంగా మున్నూరు కాపు కుటుంబాలకు బలమైన వేదికగా కొనసాగుతోంది.

MANA సభ్యత్వం పొందండి – మన విస్తృత కుటుంబంతో మీ అనుబంధాన్ని మరింత బలపరచుకోండి!

మరిన్ని వివరాలకు: www.mana-usa.org



## భోగి సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం.. చిన్నారులకు పతంగులు పంచడం సంతోషకరం

**– భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి):- సంక్రాంతి పండుగ సందర్భంగా భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 9వ వార్డు సభ్యులు మైలారం నగ్మా- వెంకటేష్ అధ్వర్యంలో ముగ్గుల పోటీలతో పాటు పతంగుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఉత్సాహంగా, ముగ్గుల పోటీలు..చిన్నారులను అభినందించి..పతంగుల పంపిణీ చేశారు. ఈసందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు, యువతి, యువకులు, చిన్నారులు హాజరయ్యారు. భారిగా తరలి వచ్చిన మహిళలు ఉత్తేజంతో ముగ్గులు వేయడంతో పాటు..యువత ఉత్సాహంగా పతంగులను ఎగుర వేశారు. ఈ పోటిలో మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పతంగుల పోటీలతో యువకులు, చిన్నారుల్లో ఉత్సాహం నెలకొందని అలాగే ముగ్గుల పోటీలతో మహిళలు ఉత్తేజంతో ముగ్గులు వేయడంతో గ్రామానికి కొత్త కలవచ్చి సందడిగా మారుతుందని ఆయన అన్నారు. యువతను ప్రోత్సహించడానికి తెలుగు ప్రజల పండుగలలో అత్యంత విశిష్టమైన భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పర్వదినాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకొని వ్యవసాయ రంగ అభివృద్ధికి అనేక సంస్కరణలు అమలు చేస్తోందని, రైతులు ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకునేలా చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబసభ్యులు,బంధుమిత్రులతో ఆనందంగా వేడుకలు జరుపుకుంటూ,సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పేదలు, రైతుల, కార్మికుల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని,భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పర్వదినాలు ప్రతి ఇంటా ఆనందాన్ని, ఐక్యతను, శ్రేయస్సును నింపాలని కోరుకుంటూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీలను నిర్వహించచామని మాజీ ఉప సర్పంచ్ మైలారం వెంకటేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయపురం సురేష్ ఉపసర్పంచ్ వెలిశాల మురళి, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు గోగు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎంపీటీసీ గుణగంట్ల కల్పన శ్రీనివాస్, వార్డు సభ్యులు బొల్లపల్లి అశోక్,నోముల జ్యోతి వెంకటేష్,గడుగు నరేష్, ఎనగండ్ల సుధాకర్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు,ఎండి కరీం తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలి

**– ఐద్వ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ**



(మండవ శ్రీశైలం...యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి):- ( అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా )పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ బట్టుపల్లి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ ఉదయగిరి శ్రీనివాస్ మాజీ ఐలు జిల్లా నాయకులు గార్ల అమరవీరుల జ్ఞాపకార్థంగా బహార్ పేటలో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ గారు హాజరై మాట్లాడుతూ మహిళలపై అనేకదాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని అన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకుప్రతీకంగా నిలిచే సంక్రాంతి పండగ అని, ముగ్గులు వేయడంలో మహిళల యొక్క సృజనాత్మకతను వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా మహిళలపై దాడులు హత్యలు ఎక్కువయ్యాయని పోరాటాల ద్వారా సాధించుకున్నటువంటి చట్టాలను ఆ చట్టాలను పటిష్టం చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందుకు వెళుతున్న తరుణంలోమనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొస్తూ మహిళలను వంటింటికే పరిమితం చేయాలనీ మనువాదం మహిళల హక్కులను అనిచివేస్తుందని ఆ మనువాదాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణీతలుగా జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ సభ్యురాలు గద్దె లత, జిల్లా కమిటీ సభ్యురాలు, పట్టణ అధ్యక్షురాలు మాయ రాణి, పట్టణ కోశాధికారిగంధ మల్ల బాలమణి, ఎన్ పి ఆర్ డి కొత్త లలిత, దండు స్వరూప, కార్యక్రమం అనంతరం పోటీలో పాల్గొన్న వారందరికీ బహుమతులు ప్రధానోత్సవం చేయడంజరిగింది. మొదటి బహుమతి బండారుకవిత, రెండవ బహుమతి ఆడపు చందన, మూడవ బహుమతి సాద్విక, ఈ కార్యక్రమంలో బండారు యాదమ్మ, బట్టుపల్లి జయశ్రీ, శ్యామల, అంజలి సునీత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజు శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనం

ఖమ్మం, వాయిస్ టుడే: : కేరళలోని సుప్రసిద్ధ శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర దర్శించుకున్నారు. బుధవారం రాత్రి ఆయన తన తమ్ముడు వద్దిరాజు వెంకటేశ్వర్లు, బావ శీలం సత్యనారాయణ, సన్నిహితుడు శ్రీ మహంకాళి భుజంగ రాజశేఖర్ (నాగసాయి)లతో కలిసి అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రాజశేఖర్‌లకు ఘన స్వాగతం పలికారు. వారిని కండువాలతో సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ దర్శనం సందర్భంగా అయ్యప్ప స్వామి ఆశీస్సులతో దేశ ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు సమాచారం.

# తెలంగాణలో జర్నలిస్టుల అక్రమ అరెస్టు.. తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనైతికం.

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందన...

సికింద్రాబాద్, జనవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమైన జర్నలిజం పట్ల, జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనైతికం. ఓ న్యూస్ రిపోర్ట్ విషయంలో తలెత్తిన వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 8 మంది సభ్యుల స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (సిట్) ఇంకా విచారణ జరుపుతూనే ఉంది. ఇంతలోపే రాష్ట్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించి, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేసి, ఇంటి తలుపులు ధ్వంసం చేసి వారిని అరెస్టు చేయడం అత్యంత దురదృష్టకరం. విచారణ పూర్తయ్యాక, తప్పొప్పులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి. కానీ.. ఇలా ముందుగానే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నమ్మకం లేదా? లేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారా? అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలి. నిష్పక్షపాతంగా సిట్‌తో విచారణ జరిపించాలి. అంతే తప్ప జర్నలిస్టులను బెదిరించే, భయపెట్టే చర్యలకు పాల్పడకూడదని డిమాండ్ చేస్తున్నాను.

# సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి...



సికింద్రాబాద్, జనవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలుగు ప్రజలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు మన సంస్కృతి, సంప్రదాయాలు, వ్యవసాయానికి ప్రతీకగా నిలిచే మహత్తర పండుగ సంక్రాంతి. కష్టపడి పండించిన పంట చేతికొచ్చిన ఆనందాన్ని కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, పొరుగువారి తో పంచుకునే అపూర్వమైన సందర్భం ఇది. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే ఈ సంక్రాంతి పండుగ తెలుగు ప్రజల జీవనశైలిలో ఒక ఉత్సవంగా.. ఐకమత్యాన్ని, సహకారాన్ని, కృతజ్ఞతాభావాన్ని ప్రతిబింబించే పండుగగా నిలిచింది.

అన్నదాతను గౌరవించుకునే ఈ పండుగ సందర్భంగా, దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది అయిన వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ పండుగ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తు చేసుకోవాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రైతుల ఆదాయం పెంపు, సాగునీటి సదుపాయాలు, పంటల బీమా, నేరుగా రైతుల ఖాతాల్లో ఆర్థిక సహాయం (పీఎం కిసాన్) వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా నిరంతరం కృషి జరుగుతోంది. సంక్రాంతి పండుగ మనకు కొత్త ఆశలు, కొత్త ఆలోచనలు, కొత్త సంకల్పాలతో ముందడుగేయాలని స్ఫూర్తినిచ్చే పర్వదినం. యువత కష్టపడి చదువులో, ఉపాధిలో ముందుకు సాగాలి. మహిళలు స్వయం శక్తితో కుటుంబం, సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి. మనమంతా సంప్రదాయాలను గౌరవిస్తూ,ఆధునికతను స్వీకరిస్తూ ముందుకు సాగితేనే రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి చెందుతాయి. ఈ శుభ సందర్భంలో తెలుగు ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం, ఆనందం, సుఖసంతోషాలు కలగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. మీ కుటుంబాల్లో ఐశ్వర్యం వెల్లివిరియాలని.. తెలుగు రాష్ట్రాలు, భారతదేశం సుభిక్షంగా, సమృద్ధిగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను.

# సంక్రాంతి పండుగ సందర్భంగా చైనా మాంజా వాడకూడదు

### ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు అజీమ్ పాషా...

సికింద్రాబాద్ జనవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి): సంక్రాంతి పండుగను ప్రజలు సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవాలని లక్ష్యంగా పెట్టుకుని చట్ట విరుద్ధంగా చైనా మాంజా వాడకూడదని చైనా మాంజ వల్ల వాహనదారులు చూసుకోకుండా వెళ్లడం వల్ల ప్రాణాలు సైతం కోల్పోతున్నారని కొంతవరకు కాపాడేందుకు మాస్కులు, హెల్మెట్ ఉపయోగపడతాయని బుధవారం ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ఎండి అజీమ్ పాషా ఉచిత ఫేస్ మాస్క్ పంపిణీ కార్యక్రమానికి నాచారం సబ్ ఇన్స్పెక్టర్ మహబూబ్ అలీ హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ అలీ మాట్లాడుతూ చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై నాచారం పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటుందని రహదారులపై వెళ్తున్న సమయంలో చైనా మాంజా వినియోగం వల్ల ప్రజలకు, పక్షులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, గతంలో పలువురు ప్రాణాలు కూడా కోల్పోయిన ఘటనలు ఉన్నాయని అన్నారు. కొద్దిపాటి సురక్షితంగా ఉండేందుకు ఫేస్ మాస్కులను వినియోగించడం వల్ల మాంజా వల్ల జరిగే ప్రమాదం వ భారీ నుండి తప్పించుకోవచ్చని ఆయన చెప్పారు. దాదాపు 200 మందికి ఉచితంగా ఫేస్ మాస్కులను పంపిణీ చేశారు. రోడ్డుపై వెళ్తున్న సమయంలో తప్పనిసరిగా ఫేస్ మాస్కులు ధరించాలని ఆయన సూచించారు.

# తెలంగాణ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

### - టీపీసీసీ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్



హైదరాబాద్, జనవరి 15: తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, అలాగే కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర, జిల్లా, మండల, బూత్ స్థాయి కార్యకర్తలకు మరియు రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

సంక్రాంతి పండుగ తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, రైతులు పండించిన పంటలతో ఆనందంగా జరుపుకునే ఈ పండుగ రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సమృద్ధి, శాంతిని నింపాలని ఆకాంక్షించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ, రైతులు, కార్మికులు, మహిళలు, యువత సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మిద్దెల జితేందర్ పేర్కొన్నారు. ఈ సంక్రాంతి పండుగ తెలంగాణ రాష్ట్రానికి మరింత అభివృద్ధి, ఐక్యత తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సేవాదళ్ కార్యకర్తలు కష్టపడి పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసి, ఆరోగ్యం, ఐశ్వర్యం, శుభఫలితాలు కలగాలని ఆకాంక్షిస్తున్నట్లు మిద్దెల జితేందర్ తెలిపారు.

# బీరప్ప దేవునికి బోనాలు

బోయినపల్లి జనవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయినపల్లి మండల కేంద్రంలో కురుమ యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్ప దేవునికి ఘనంగా బోనాన్ని సమర్పించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా సంక్రాంతి కి బీరప్ప దేవునికి బోనం తీయడం అనవాయితీ.ఈ సందర్భంగా కురుమ యాదవ కులస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో డప్పు చప్పుళ్ళ మధ్య నెత్తిన బోనం ఎత్తుకొని బీరప్ప ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమం లో సంఘ సభ్యులు ,కులస్తులు పాల్గొన్నారు



# బోయినపల్లిలో సంక్రాంతి సంబరాలు భాగంగా క్రీడ పోటీలు

బోయినపల్లి జనవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి) : సంక్రాంతి సంబరాల్లో బాగంగా బోయినపల్లి మండల కేంద్రం లో యువ మిత్ర యూత్ ఆధ్వర్యం లో క్రీడా పోటీలు నిర్వహించారు.రెండు రోజుల పాటు జరిగే క్రీడలను సర్పంచ్ నల్ల మోహన్ ప్రారంభించారు.వాలీబాల్ ,క్రికెట్,కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు.బోయినపల్లి కి చెందిన ఆయా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ ఐ లతో పాటు కానిస్టేబుల్ లు,వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఒక్క చోట చేరి ఉత్ఛహంగా క్రీడల్లో పాల్గొని యువత కు జోష్ నింపారు.ఈ సందర్భంగా యువ మిత్ర యూత్ అధ్యక్షులు చౌదరి శ్రీధర్ మాట్లాడుతూ ఎక్కడెక్కడో పని చేస్తున్న ఉద్యోగులు ,విద్యార్థులు ,యువత సంక్రాంతి కి స్వగ్రామానికి వస్తారని అందరం ఐక్య మైత్యంగా ఉండేందుకు ఈ క్రీడలు దోహపడతాయని తెలిపారు.రెండు రోజుల పాటు జరిగే పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేయ నున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మెరుపుల జలంధర్ తదితరు ఉన్నారు

# ఎంపీ వద్దిరాజు చేతుల మీదుగా సారథినగర్ ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ

ఖమ్మం: వాయిస్ టుడే : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని సారథినగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట రామారావు ఆయన ధర్మపత్ని, 48వ డివిజన్ కార్పొరేటర్ గోవిందమ్మ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. సారథినగర్ రామాలయం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మహిళామణులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై, ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులు అందజేశారు.



ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగను మహిళలు ఇలాగే ఉత్సాహంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. సమాజంలో మహిళల సృజనాత్మకతను వెలికి తీయడంలో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ముగ్గుల పోటీలను విజయవంతంగా నిర్వహించిన తోట రామారావు--గోవిందమ్మ పుణ్య దంపతులను, వారి కుమారులు రమేష్, డాక్టర్ లక్ష్మణ్‌లతో పాటు కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం హాజరైన ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలను ఎంపీ వద్దిరాజు హృదయపూర్వకంగా తెలియజేశారు. కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, సందర్శకులను అలరించాయి. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న మహిళామణులు, కార్యక్రమానికి హాజరైన వారికి ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బీఆర్ఎస్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, కిరణ్, తోట రామారావు, కార్పొరేటర్ గోవిందమ్మలు చీరలను బహుకరించి పండుగ శోభను మరింత పెంచారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో స్థానికులు నిర్వాహకులకు, ముఖ్య అతిథికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం



కూకట్‌పల్లి :జనవరి 14(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ పరిధిలో భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని జనతా నగర్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి, శివకన్యాకాపరమేశ్వరి సమేత అయ్యప్ప స్వామి సహిత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దంపతులతో కలిసి ప్రత్యేక పూజలు, వైదిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పాల్గొన్నారు. కళ్యాణ అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు ప్రసాదాన్ని స్వీకరించి, స్వామివారి దర్శనం చేసుకుని పరమానందం పొందారు. ఈ కార్యక్రమం అంతటా భక్తి వాతావరణం నెలకొని, స్వామివారి కృపకు పాత్రులమయ్యామని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.



# తార్నాక బిజెపి నాయకుల ఆధ్వర్యంలో భోగి మంటలు

సికింద్రాబాద్ (వాయిస్ టుడే):సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గ తార్నాక లో బిజెపి నాయకులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం భోగి లిలి మంటలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు జరుగుతున్న పండుగలు సంక్రాంతి పండుగ ముఖ్యమైన పండుగ అని అన్నారు ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రజలు కొత్త జీవితాలు వెలుగొందాలని దేవుని వేడుకుంటూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, , ఆకుల శ్రీనివాస్ రాము వర్మ, సతీష్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలు కృష్ణయ్య పోరాట ఫలితమే..

### ఉద్యమ నేతకు కృతజ్ఞతలు తెలిపిన ల్యాబ్ టెక్నీషియన్లు...

### ల్యాబ్ టెక్నీషియన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి....


సికింద్రాబాద్, జనవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలు రావడం వెనుక ఉద్యమ నేత ఆర్. కృష్ణయ్య చేసిన సుదీర్ఘ పోరాటమే కారణమని ల్యాబ్ టెక్నీషియన్లు స్పష్టం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగే వరకు రాజీలేని పోరాటం చేసిన కృష్ణయ్య కృషి ఫలితంగానే ఈ ఉద్యోగాలు సాధ్యమయ్యాయని చెప్పారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినా మా సమస్యలపై స్పందన లేకపోయింది. ఉద్యోగాల కోసం నిరంతరం పోరాడిన ఉద్యమ నేత ఆర్. కృష్ణయ్య పట్టుదల, ఉద్యమ స్ఫూర్తి వల్లే నేడు వేలాది కుటుంబాల్లో ఆనందం నిండిందని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ కోసం గతంలో అనేకసార్లు వినతిపత్రాలు, నిరసనలు, ఉద్యమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. బీసీ, ఉద్యోగ వర్గాల సమస్యలపై కృష్ణయ్య చేసిన పోరాటం వల్లే ప్రభుత్వం స్పందించి నియామక ప్రక్రియను పూర్తి చేసిందని పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలు సాధ్యమయ్యేందుకు కృషి చేసిన ఉద్యమ నేత ఆర్. కృష్ణయ్య కి ల్యాబ్ టెక్నీషియన్లు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పండరి రెడ్డి, శశి, శంకర్, చైతన్య, కిరణ్, రజిని, మాధవి, శమి, జైపాల్ తదితరులు పాల్గొని కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. పోరాటాలకు గుర్తింపు న్యాయం కోసం ప్రశ్నించే స్వరం ఎప్పుడూ అవసరమేనని, ఉద్యమాల వల్లే ఉద్యోగాలు, హక్కులు సాధ్యమవుతాయని ల్యాబ్ టెక్నీషియన్లు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇది ఒక్క ఉద్యోగాల అంశమే కాకుండా, భవిష్యత్‌లో అన్ని ఉద్యోగ వర్గాలకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం 15 జనవరి 2026

## సీఎం కప్-2025
## టార్చ్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ




బోయినపల్లి జనవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయినిపల్లి మండలకేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ పోస్టర్ ను పలువురు ఆవిష్కరించారు. శనివారం జరిగే సీఎం కప్ టార్చ్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ చేశారు,ఈ సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ మాట్లాడుతూ మండలంలో టార్చ్ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, మండలానికి ఇండోర్ స్టేడియం వచ్చిందని మరియు క్రీడా మైదానం కూడా అభివృద్ధి చేస్తానని, క్రీడా రంగంలో మన మండలం ముందుండాలని తెలిపారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్,తడగొండ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్,జిల్లా బిసీసేల్ అధ్యక్షులు కూస రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెన్నల రమణరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు నక్క శ్రీకాంత్ మరియు బోయినిపల్లి స్పోర్ట్స్ విభాగం నుండి బోయిని సంతోష్,కన్నం అనిల్,శ్రీధర్,ప్రేమ్ మొదలగు యువత పాల్గొన్నారు.



## ఘనంగా గోదా దేవి కళ్యాణం

బోయినపల్లి జనవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి): విలాసాగర్ గ్రామ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి -- గోదాదేవి గోదా కళ్యాణం వైభవంగా జరిగింది.ఈ మహోత్సవంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య , గ్రామ పాలకవర్గ సభ్యులు, గట్టుబూత్కూర్ సర్పంచ్ మరియు పాలకవర్గం, ఘర్షకుర్తి సర్పంచ్ అలాగే చిన్న ఆచంపెల్లి, పెద్ద ఆచంపెల్లి గ్రామాల పాలకవర్గాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నాగులమాల్యాలలో సంక్రాంతి సంబరాలు

**ఇండియన్ ఫార్మసీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు**

కరీంనగర్ రూరల్,జనవరి 14 (వాయిస్ టుడే): కొత్తపెల్లి మండలం నాగులమల్యాల గ్రామంలో ఇండియన్ ఫార్మసీ 24/7 సర్వీస్ షాప్, ఐబీ చౌరస్తా,కరీంనగర్ మరియు గ్రామ పంచాయతీ పాలక వర్గం, గ్రామ సర్పంచ్ లక్కాకుల చంద్రకళ మోహన్ రావు నాయకత్వంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా.ఆకుల శైలజ,డా. శ్రీ విద్య,డా. కృష్ణప్రియ,డా.రాజ్ కుమార్ హాజరయ్యారు.ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు.




## రెపరెపలాడే గులాబీ జెండా పాటను ఆవిష్కరించిన మాజీ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్,జనవరి 14(వాయిస్ టుడే): కరీంనగర్ చౌరస్తాలో గులాబీ జెండా రెపరెపలాడే యూట్యూబ్ సాంగ్ ను మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వ్యక్తిగత సహాయకులు నారంబట్ల మహేందర్ అధ్వర్యంలో రూపొందించిన ఈ ట్యూబ్ సాంగ్ ను నగరంలోని మహాత్మ జ్యోతిభాపులే మైదానంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్,జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్,కొత్తపెల్లి మండలం మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్,మాజీ కార్పొరేటర్లు వాల రమణ రావు,గందే మహేష్,ఐలేందర్ యాదవ్, బోనాల శ్రీకాంత్,నాంపల్లి శ్రీనివాస్, నక్క కృష్ణ, దుర్శేడ్ మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు,మైనార్టీ నగరఅధ్యక్షులు మీర్ షౌకత్ అలీ,మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, మైనార్టీ నగర యువత అధ్యక్షులు నవాజ్ హుస్సేన్,కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నయీం, శ్రీనివాస్,రవినాయక్,నవీన్, శ్రీనివాస్ రెడ్డి కుల్దీప్,హనీఫ్, శ్రీకాంత్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# వేములవాడ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మకర సంక్రాంతి ఉత్సవాలు

### - మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, మకర జ్యోతి దర్శనం

వేములవాడ ఎ జనవరి 14 (వాయిస్ టుడే): ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప నినాదాలతో వేములవాడ పట్టణంలో మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని అయ్యప్ప స్వామి దేవాలయంలో భోగి, మకర సంక్రాంతి, కనుమ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ, ప్రత్యేకంగా వేములవాడ పట్టణ ప్రజలకు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా అయ్యప్ప స్వామి భక్తులందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

బుధవారం ఉదయం 6 గంటల నుంచి అయ్యప్ప స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు వేద బ్రాహ్మణోక్తాలతో ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకులు దేవరాజ్ యశ్వంత్ గురు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. అయ్యప్ప స్వామి దేవాలయ గురుస్వామి బొంగోని అంజన్న గారి నేతృత్వంలో అయ్యప్ప మాల వేసుకున్న భక్తులందరికీ ఇరుముడి పూజలు, పడిపూజ కార్యక్రమాలు భక్తిపూర్వకంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి దేవాలయ ప్రాంగణంలో రంగురంగుల ముగ్గుల పోటీలు నిర్వహించగా, వేములవాడ పట్టణానికి చెందిన మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆకట్టుకునే ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమం భక్తి, సంప్రదాయం, సంస్కృతి ప్రతిబింబించేలా సాగింది.



సాయంత్రం 3 గంటలకు అయ్యప్ప స్వామి ఆభరణాలను దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ గారి నివాసం నుంచి ఊరేగింపుగా భీమేశ్వరాలయానికి తీసుకువెళ్లి దర్శనం అనంతరం శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం మీదుగా ఊరేగింపుగా అయ్యప్ప స్వామి దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం స్వామివారికి ఆభరణాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. శబరిమలైలో మకర జ్యోతి దర్శనం అనంతరం, వేములవాడ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన టీవీల ద్వారా భక్తులు మకర జ్యోతిని దర్శించుకున్నారు. మకర జ్యోతి దర్శనం అనంతరం అయ్యప్ప స్వామి ఆభరణాల దర్శనం భక్తులకు కల్పించారు.

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళల పేర్లను చీటీ విధానంలో లాటరీ తీయగా, ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజ్ విజేతలకు కొండ దేవయ్య పటేల్ బహుమతులు అందజేశారు. మిగిలిన పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ, గత 29 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి ఆశీస్సులతో దేవాలయంలో పూజా కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఇది తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. మండల దీక్షలు, పూజా కార్యక్రమాలు స్వామి ఆశీర్వాదాలతో ఈ రోజుతో విజయవంతంగా ముగిసినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు పొలాస నరేందర్, కౌన్సిలర్లు మారం కుమార్, ముప్పిడి శ్రీనివాస్, రేగుల సంతోష్ బాబు తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు కొండ కనుకయ్య, కొండ నర్సయ్య, కొండ లక్ష్మణ్, కొండ కృష్ణ ఈ ఏడాది అన్నదానం, ఆలయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గజనందరావు, కూరగాయల కొమురయ్య, సాగరం వెంకటస్వామి తదితర అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు బహుమతులు ప్రదానం చేయగా, కార్యక్రమం భక్తిశ్రద్ధలతో విజయవంతంగా ముగిసింది.




## వై.ఎస్.ఆర్ ముఖ్యమంత్రి కావడానికి ప్రతినబూనిన మొదటి వ్యక్తి యం.ఎస్.ఆర్

**- మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్**

కరీంనగర్,జనవరి 14(వాయిస్ టుడే): మాజీ మంత్రి,మాజీ పార్లిమెంట్ సభ్యులు యం.సత్యనారాయణ రావు జయంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ హాజరై యం.ఎస్.ఆర్ చిత్ర పటానికి పూల మాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూమాజీ మంత్రిగా,మాజీ పిసిసి అధ్యక్షులుగా,మాజీ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా యం.ఎస్.ఆర్ కరీంనగర్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి, దాదాపు తొమ్మిది రాష్ట్రాలకు వారు చేసిన సేవలను కొనియాడారు. వారు చూపిన మార్గం ఈ రాష్ట్రానికి ఈ జిల్లాకు ఎంతో ఆదర్శం,పిసిసి అధ్యక్షులుగా వారు కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వై.ఎస్.ఆర్ ముఖ్యమంత్రి కావడానికి ప్రతినబూనిన మొదటి వ్యక్తి, తొమ్మిది రాష్ట్రాలకు ఇంచార్జ్ లుగా పనిచేసి ఎంతో మంది ముఖ్య మంత్రులుగా చేయడానికి కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేయడానికి ముఖ్య పాత్ర పోషించారు. మంత్రిగా,మూడు సార్లు యం.పిగా నిరాడంబరమైన జీవితంతో నిజాయితీకి నిలువుటద్దంలా, పేరుగాంచిన యం.ఎస్.ఆర్ రాజకీయ జీవితంలో ఎదగడానికి వారు చూపించిన మార్గాన్ని అన్వేషిస్తూ ముందుకు సాగే విధంగా ఆదర్శప్రాయమైన వ్యక్తిగా గుర్తింపు పొందారు. ప్రతి కార్యకర్తను నాయకునిగా తయారుచేయడానికి వారు పడ్డ శ్రమ,కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఎంతోమందికి ఆదర్శం.దేశంలో అత్యున్నత ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి స్థాయి వరకు ఎదిగి, నాడు తెలంగాణ సమితి పేరుతో ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయిన వ్యక్తిగా,పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ఇందిరా గాంధీ దృష్టికి తీసుకువెళ్లి పిసిసి అధ్యక్షులుగా నియమితులయ్యే వరకు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన మహా నాయకుడు, 2005లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా ఏర్పాటు చేయడంలో వారి పాత్ర చాలా గొప్పది ముఖ్యంగా నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకురావాలని చేసిన వారి ఆలోచనల ఫలితంగానే నేడు ఈ నగరం స్మార్ట్ సిటీ హోదాకు అర్హత సాధించిన విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలి,ఎం ఎస్ ఆర్ వేసిన నాటి మూలాలతో నేడు నగరం దినదిన అభివృద్ధి చెందుతుందని, కరీంనగర్లో ఆర్టీసీ రీజనల్ బస్సు డిపో, శాతవాహన యూనివర్సిటీ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలలో వారి చొరవ శ్రద్ధ ఉందని గుర్తు చేసుకుంటూ వారిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము అని అన్నారు. అనంతరం బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో కరీంనగర్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు,కేక్ కటింగ్ చేశారు. మేనేని రోహిత్ అన్న మిత్ర మండలి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని స్థానిక కార?నా గడ్డ వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమం మరియు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు వృద్ధులకు అన్నదానం చేశారు. రేకుర్తిలోని బుడిగజంగాల కాలనీలో మాజీ కార్పొరేటర్ పడిశెట్టి భూమయ్య ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ గౌడ్,నాయకులు వెన్న రాజ మల్లయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వంగల విద్య సాగర్, కర్ర రాజశేఖర్,అహ్మద్ అలీ,అబ్దుల్ రెహమాన్,అమీర్, మాదాసు శ్రీనివాస్,సిరిపురం నాగప్రసాద్,శిల్ప,పర్వత మల్లేశం, సత్తినేని శ్రీకాంత్, ముల్కల యోనా, తోట అంజయ్య, కుర్ర పోచయ్య,వీర దేవేందర్, కలీం కాశి పాక రమేష్ సుంకరిగణపతి పాల్గొన్నారు.

## పద్మశాలిల అభివృద్ధికి ప్రభుత్వాలు పని చేయాలి

**బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్**




కరీంనగర్ రూరల్,జనవరి 14 (వాయిస్ టుడే): పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని,మానవ సమాజం మనుగడ కోసం అనాదిగా సేవ చేస్తున్న పద్మశాలీయులు రాజకీయంగా ఎదగాలని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు.కరీంనగర్ మండలంలోని చామనపల్లి పకీర్పేట, జూబ్లీనగర్, చర్లబుత్కూర్ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన పద్మశాలి సమాజానికి చెందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లను బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్,జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి వోడ్నాల రవీందర్ తో కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 28 లక్షలకు పైచిలుకు శ్రీ పద్మశాలి కులస్తులు ఉన్న రాష్ట్రంలో ఉన్నప్పటికీ రాజకీయంగా కొద్దిమంది మాత్రమే ఉన్నారని కేవలం ఒకే ఒక్క ఎమ్మెల్యే ఉండడం పద్మశాలి కుల వెనుకబాటుతనానికి నిదర్శనమని అన్నారు. పద్మశాలి ప్రజల్లో రాజకీయ స్ఫూర్తిని తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం కార్యనిర్వహక కార్యదర్శి వోడ్నాల రవీందర్,పద్మశాలి యువజన సంఘం జిల్లా కోశాధికారి, చామనపల్లి ఉప సర్పంచ్ దూడం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బూర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్లో ఆదర్శనగర్ దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.జనవరి 14: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఆదర్శనగర్ దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. కమిటీ గౌరవాధ్యక్షులు బెజ్జారపు మురళి, అధ్యక్షులు బోండ్ల నరేష్, పూర్వాధ్యక్షులు రాచమల్ల సురేష్, బహుమతి దాత తల్లోజి భాస్కర్ గార్ల చేతుల మీదుగా సీనియర్ మరియు జూనియర్ ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు 50 మందికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ వేణి పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి,ఎగోలపు శేఖర్,పెప్సీ లక్ష్మణ్ పాసి కంటి శ్రీనివాస్ శ్యామ్ వారి పెల్లి గంగాధర్ ప్రకాష్ దాసరి రాజు శంభోజి శ్రీధర్. రాధా కిషన్ బొమ్మన చిన్నయ్య దాత్రిక పాల్గొన్నారు.

# కేంద్రం నుండి నిధుల వరద కొనసాగాలంటే కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి

**కరీంనగర్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన తాజా మాజీ కార్పొరేటర్లు**



కరీంనగర్,జనవరి14 (వాయిస్ టుడే): కేంద్రం నుండి నిధుల వరద కొనసాగాలంటే కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలకు విజ?ప్తి చేశారు.కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక డివిజన్లలో బీజేపీ కార్పొరేటర్లను గెలిపించాలని కోరారు. తద్వారా కరీంనగర్ ను మరింతగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ అభివృద్ధికి నయాపైసా ఖర్చు చేయలేదన్నారు. కాంగ్రెస్ తోపాటు అధికారంలోకి లేని బీఆర్ఎస్ కు ఓటేయడంవల్ల అభివృద్ధి ఆగిపోయే ప్రమాదముందనితెలిపారు. బీఆర్ఎస్ కు చెందిన 51వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బండారు వేణు, మల్లంపహడ్ మాజీ సర్పంచ్ సాధినేని మునీందర్,46వ డివిజన్ సీనియర్ నేతలు ప్రమోద్ రావు,గాజె శివరాం బీజేపీలో చేరారు. వీరితోపాటు వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి తరలివచ్చి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా బండారు వేణు,సాధినేని మునీందర్, ప్రమోద్ రావు,గాజె శివరాం మాట్లాడుతూ కేంద్రం నుండి వచ్చిన నిధులవల్లే కరీంనగర్ కార్పొరేషన్ లో అభివృద్ధి జరిగిందని చెప్పారు. బండి సంజయ్ కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులను తీసుకురావడంవల్లే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు స్మార్ట్ సిటీ నిధులు, అమృత్ నిధులుసహా అనేక రూపాల్లో కేంద్రం నిధులు విడుదల చేస్తోందన్నారు.బీజేపీ సిద్ధాంతాలు, కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ చేస్తున్న క్రుషికి ఆకర్షితులై బిజెపిలో చేరినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, నగర మాజీ మేయర్లు సునీల్ రావు,డి.శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, సీనియర్ నాయకులు కోమాల అంజనేయులు,వాసాల రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్ వనచర్ల విమల, కొండాస్వామి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**భారీగా పాల్గొన్న 24వ డివిజన్ మహిళలు, యువతులు**

**బహుమతులు అందించిన డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 14: కార్పొరేషన్ 24వ డివిజన్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మాజీ కౌన్సిలర్ వనచర్ల విమల, కొండా స్వామి దంపతుల ఆధ్వర్యంలో బర్మా క్యాంప్ రామాలయం వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని కొండాస్వామి విమల దంపతులు ఉత్సాహంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవిప్రసన్న మాట్లాడుతూ సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తాయని, ముగ్గుల పోటీలు మహిళల సృజనాత్మకతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. గతంలో ఇదే ప్రాంతం నుండి తాను కౌన్సిలర్ గా చేశానని తన హయాంలో ఇక్కడ పేదలకు ఇందిరమ్మ ఇళ్ళ పంపిణితో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు చేసానని నేడు డీసీసీ అధ్యక్షురాలి హోదాలో మళ్ళీ బర్మాక్యాంప్ కోదండ సీతారామాలయానికి రావడం ఎంతో ఆనందం కల్పించదన్నారు. అంతేకాక బర్మా క్యాంప్ లోని తన వాళ్ళ మధ్య భోగి పండుగ జరుపుకోవడం మరింత ఆనందాన్ని ఇచ్చిందన్నారు. భోగి పండుగ నాడు ముగ్గుల పోటీలు నిర్వహించిన్నప్పటి బర్మా క్యాంప్ నుండి పెద్ద ఎత్తున మహిళలు, యువతులు కదిలి వచ్చి పాల్గొనడం చూస్తుంటే మాజీ కౌన్సిలర్ విమల, కొండాస్వామి దంపతులకు ఇక్కడి ప్రజలతో ఉన్న ఆప్యాయత స్పష్టమవుతుందని, భోగి పండుగ రోజు వచ్చి ముగ్గుల పోటీలో అధిక సంఖ్యలో పాల్గొనటం వారి ప్రేమకు ప్రతిరూపం అన్నారు. తమ ఆహ్వానం మేరకు 24వ డివిజన్ కు వచ్చి ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి 2500 రూపాయలు, రెండవ బహుమతి 2000, మూడవ బహుమతి 1500, 4వ బహుమతి 1000, 5వ బహుమతి 500 తో పాటుగా, 6గురికి కన్సోలేషన్ బహుమతి చీరలను అందించిన దేవి ప్రసన్న కు విమల దంపతులు ధన్యవాదాలు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, వారందరినీ హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమం పండుగ వాతావరణంతో పాటు మహిళల ఉత్సాహం, ఐక్యతను ప్రతిబింబిస్తూ ఆనందోత్సాహాలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూరిబాబు, ప్రకాష్, రాము, నాగ విజయ, ఆర్కే స్టూడియో రామకృష్ణ, బర్మా క్యాంప్ మహిళ ఆడపడుచులు మరియు తదితరాలు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికలకు కౌంట్ డౌన్....

**20 వార్డుల తుది జాబితా విడుదల గేమ్ చేంజర్‌గా మహిళా ఓటర్లు**



హుస్నాబాద్ వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 15 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరుకుంది 20 వార్డులకు సంబంధించిన ఓటర్ల తుది జాబితా విడుదలవడంతో పట్టణ రాజకీయాలపై ఉన్న అస్పష్టత తొలగిపోయింది. వార్డుల వారిగా ఖచ్చితమైన ఓటర్ల సంఖ్యలు ఖరారవడం ద్వారా రాజకీయ పోరు ఎక్కడ ఎంత స్థాయిలో ఉందో స్పష్టంగా అర్థం కనిపిస్తుంది. ఈ జాబితా విడుదలతో పార్టీలు తమ బలాబలాలను అంచనా వేసే పరిస్థితి ఏర్పడింది ఇప్పటివరకు సాగిన అంచనాలు ప్రచారం మాటల స్థానంలో ఇప్పుడు అధికారిక లెక్కలు కీలకంగా మారాయి అభ్యర్థుల ఎంపిక ప్రచార దిశ వ్యూహాత్మక నిర్ణయాలన్నీ ఫైనల్ ఓటర్ జాబితా ఆధారంగానే రూపుదిద్దుకొని ఉన్న నేపథ్యంలో హుస్నాబాద్ పట్టణం పూర్తిగా ఎన్నికల వాతావరణంలోకి ప్రవేశించినట్టుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

**"గేమ్ చేంజర్ గా మహిళా ఓటర్లు..."**

హుస్నాబాద్ పట్టణ రాజకీయ సమీకరణాల్లో కీలక మలుపు స్పష్టంగా కనిపిస్తుంది ఫైనల్ ఓటర్ జాబితా ఆధారంగా పట్టణంలో మొత్తం19227 ఓటర్లు నమోదు కాగా అందులో పురుష ఓటర్లు 9348 ఉండగా మహిళా ఓటర్లు9873 ఉండడం ప్రత్యేక దృష్టిని ఆకర్షిస్తుంది సంఖ్యాపరంగా మహిళలే అధిక సంఖ్యలో ఉండడంతో ఈసారి ఎన్నికల్లో గెలుపు ఓటమిని నిర్ణయించే అసలు శక్తి మహిళా ఓటర్ల చేతిలోనే ఉందన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతుంది ఇప్పటివరకు ఎన్నికల రాజకీయాలలో పురుష ఓటర్ల ప్రభావం పైనే చర్చ సాగితే ఈసారి ఫైనల్ లెక్కల వ్యూహం పూర్తిగా భిన్నంగా దృశ్యాన్ని చూపిస్తున్నాయి ప్రతి వార్డులో మహిళా ఓటర్ల సంఖ్య గణనీయంగా ఉండడం కొన్నిచోట్ల పోలీసుల కంటే మహిళల ఆధిక్యం స్పష్టంగా కనిపిస్తుంది పార్టీల వ్యూహాలను తిరగరాయించే అంశం గా మారింది ఇకపై ప్రచార నినాదాలు అభ్యర్థుల ఎంపిక హామీల రూపకల్పన అన్ని మహిళా ఓటర్లను దృష్టిలో పెట్టుకునేలా మారనున్నాయి అనేది హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికలలో మహిళా ఓటరే ఫైనల్ డెసిషన్ తీసుకునే గేమ్ చేజర్గా మారిందన్న చర్చ రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది.

**"టికెట్ల పోరు మొదలు పార్టీల్లో కలవరం..."**

ముసాయిదా ఓటర్ల జాబితా పై వచ్చిన అభ్యంతరాలు పరిశీలించిన అనంతరం ఫైనల్ జాబితా ఖరారడంతో పార్టీలలో టిక్కెట్ల రేసు అధికారికంగా మొదలైంది వార్డుల వారిగా ఖచ్చితమైన లెక్కలు బయటపడడంతో ఎవరికి ఎక్కడ టిక్కెట్టు ఇవ్వాలన్న అంశంపై పార్టీ నేతల్లో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి ప్రతి వార్డులో ఓటర్ల జాబితా ఆధారంగా అభ్యర్థుల ఎంపిక తీవ్రకసరత్తు సాగుతుండగా ఆశావహుల్లో ఆందోళన నేతల్లో ఒత్తిడి పెరుగుతుంది ఒకే వారి నుంచి పలువురు బరిలో నిలవడం లెక్కలు తారుమారు కావడం వంటి అంశాలు పార్టీల్లో అంతర్గత చర్చలను వేడెక్కిస్తున్నాయి ఫైనల్ ఓటర్ జాబితా హుస్నాబాద్ పట్టణంలో రాజకీయాలు ఇక రోజుకొక మలుపు తిరిగే దశలోకి ప్రవేశించాయని రాజకీయ వర్గాలు స్పష్టంగా చెబుతున్నాయి.

# అక్రమ అరెస్టులను తీవ్ర స్థాయిలో ఖండించిన టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 15 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టులపై కేసులు పెట్టడాన్ని అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అంతేకాకుండా కొన్ని రోజుల క్రితం ప్రముఖ ఛానల్లో వచ్చిన వార్తపై యాజమాన్యాన్ని కాకుండా జర్నలిస్టుపై కేసు పెట్టడాన్ని జర్నలిస్టు సంఘాల తరపున వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. మహిళా ఐఏఎస్ అధికారిపై మీడియాలో ప్రసారమైన కథనంపై ఎటువంటి విచారణ చేయకుండా, ముందస్తు నోటీసు ఇవ్వకుండా సిట్ పోలీసులు ముగ్గురు సీనియర్ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హుస్నాబాద్ డివిజన్ యూనియన్ తీవ్రంగా ఖండిచింది. ఈ సందర్భంగా టిడబ్ల్యుజేఎఫ్ డివిజన్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎన్టీవీలో వచ్చిన కథనానికి జర్నలిస్టులు దొంతు రమేశ్, పరిపూర్ణ చారి, సుధీర్ లను బాధ్యులను చేస్తూ 'సిట్ట పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నేరుగా అరెస్టు చేయడం దారుణమని మండిపడ్డారు. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే కథనాలకు ఆ సంస్థ ఎడిటర్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లతో పాటు సంస్థ యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆరోపించారు. సంస్థలో పని చేసే జర్నలిస్టులను, ఇతర ఉద్యోగులను బాధ్యులను చేసి అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. తమది ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వంలోని అధికారులు అనుసరిస్తున్న విధానంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిజంలో మూడు దశాబ్దాలుగా పని చేస్తున్న ఈ ముగ్గురు జర్నలిస్టులపై కేసులు నమోదు చేయటం వెనుక కుట్ర ఉన్నట్లు కనిపిస్తోందని తెలిపారు .సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడే సదరు జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలోనూ ముందుండి పోరాటం చేశారని తెలిపారు.

జర్నలిజం వృత్తిలో సరైన వేతనాలు లేకపోయినా...వృత్తి పట్ల ఆసక్తితో యాజమాన్యాలు చెప్పినట్లు పని చేయాల్సివస్తుందని అన్నారు. బలహీనవర్గానికి చెందిన ఈ ముగ్గురు జర్నలిస్టులను సిట్ అధికారులు అరెస్టు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. బాధ్యులైన యాజమాన్యాలపై చర్యలు తీసుకోకుండా అమాయక జర్నలిస్టులను అరెస్టు చేయడం సరైందికాదని, ఈ అక్రమ అరెస్టులు ఇతర జర్నలిస్టులను భయపెట్టేందుకు చేస్తున్న చర్యలని అన్నారు. ఈ సమావేశంలో టి డబ్ల్యూ జేఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు వరియోగుల మురళీధర్ స్వామి, జిల్లా కార్యదర్శి మహ్మద్ ఖుద్రత్ అలీ, డివిజన్ అధ్యక్షుడు గుర్రపు శ్రీనివాస్ డివిజన్ కార్యదర్శి జానవేణి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు కొత్త పూర్ణచందర్,జిల్లా కార్యవర్గ సభ్యులు చెరుకు సతీష్,, మీడియా కన్వీనర్ మార్క రాజు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

**బోగి మంటల్లో బిల్లు కాగితాలు దగ్ధం .**

**వ్యకాస ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త నిరసన.**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం.**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 14: వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజివిక మిషన్ గ్రామీణ (విబి జి రామ్ జి) చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బుధవారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బోగి మంటల్లో విబి జి రామ్ జి బిల్లు కాగితాలు దగ్ధం చేసి నిరసన తెలిపారు, కొమరం భీం కాలనీలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కూలీలను అన్యాయం చేసిందన్నారు, పథకం యొక్క మౌలిక స్వభావాన్ని మార్చివేసిందన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు దొరకని రోజుల్లో పని గ్యారంటీ కల్పించాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేసిందని విమర్శించారు, అదేవిధంగా నిధుల కేటాయింపులో కూడా 90నుండి60శాతానికి తగ్గించిందన్నారు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై భారాలు మోపి ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్ర చేసిందన్నారు, గ్రామీణ నిరుద్యోగం కార్పోరేట్ సంస్థలకు అవసరమైనందున కేంద్ర ప్రభుత్వం వారి ప్రయోజనాల కోసం చట్టాన్ని మార్చిందని అన్నారు, వెంటనే విబి జి రామ్ జి బిల్లు ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశ వ్యాప్త ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోట బాలక్రిష్ణ , సిద్దెల రాములు, సోల్తి రఘు, నర్సింహారావు, భారతమ్మ, పూజారి నాగమణి,నసూర్ తదితరులు పాల్గొన్నారు.




## హుస్నాబాద్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరవేయాలి

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 15 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాక సమావేశం హుస్నాబాద్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి ఆధ్వర్యం లో హుస్నాబాద్ మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరవేయాలని ప్రతి ఒక్క కార్యకర్త వార్డ్ వారీగా ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు బండి సంజయ్ కుమార్ గారు మరియు కేంద్రం నుంచి పట్టణ అభివృద్ధి కు కేటాయించిన నిధుల గురించి తెలియజేసి గెలుపు దిశగా అడుగులు వేయాలని కార్యకర్తలకు పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్. సెన్సార్ బోర్డు మేంబర్ లక్కిరెడ్డి తిరుమల. సీనియర్ నాయకులు కొత్తపల్లి అశోక్ మాజీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ విద్యాసాగర్. మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శులు తగరం లక్ష్మణ్ .రాయికుంట చందు తోట సమ్మయ్య .కాయిత అరుణ్ రెడ్డి . పెందుట భూశంకర్ చారి పోలోజ్ రవీందర్. అడ్వకేట్ విలసాగరం మురళీమోహన్. తిరుపతి. ఎర్రోజు సాయి కృష్ణ. ఆషాడం శ్రీనివాస్. ఎర్రవెల్లి ప్రశాంత్. దొంతర వేణి సాంబరాజు. లకవత్ శారద. గుళ్ళపల్లి అరుణ్ తదితరాలు పాల్గొన్నారు.

## ఝరాసంగం మండల ప్రజలకు సిహెచ్ దత్తు సంక్రాతి శుభాకాంక్షలు



ఝరాసంగం (వాయిస్ టుడే ) జనవరి 14 : సూర్యభగవానుడు మకర రాసిలో ప్రవేశించే శు భాతరుణన జరుపుకునే మకర సంక్రాతి పండుగను పురస్కరించుకొని సిహెచ్ దత్తు ఝరాసంగం మండల ప్రజలందరికీ భోగి సంక్రాతి కనుమ పండగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,ఈ సంక్రాతి పండుగ ప్రతి ఇంట్లో సుఖసంతోషాలను, పాడిపంటలను నింపాలని ఆకాక్షించారు.రైతుల పండగగా పిలువబడే సంక్రాంతిని ప్రజలందరూ భక్తిశ్రద్దలతో ఆయురారోగ్యలతో జరుపుకోవాలని ఝరాసంగం మండలం ప్రతి కుటుంబం ఆనందోత్సలతో ఈ పండగను జరుపుకోవాలి. రాబోయే రోజుల్లో ఝరాసంగం మండల ప్రజలకు ఐక్యంగా ఉండాలి కష్టపడి పంటలు పండించిన రైతులకు ఈ ఏడాది మంచి లాభాలు రావాలని కోరుకుంటు ఈ వేడుకల్లో భాగంగా ఝరాసంగం మండల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా జాగ్రత్తగా పండగ జరుపుకోవాలని కోరుంటున్నాను.

## సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుభాకాంక్షలు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 14: సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగగా సంక్రాంతి నిలుస్తుందని పేర్కొన్నారు. పంట చేతికి వచ్చిన ఆనందంతో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు తమ జీవితాలను ప్రారంభించుకోవాలని, కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.